ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

క్రొత్తగా వచ్చాయి!
హ్యాండ్లూమ్ లుంగీలు, మరియు దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధికెక్కిన శంఖు బ్రాండు లుంగీలు సరసమైన ధరలకు లభిస్తాయి.
Sangam CLOTH CENTRE
అబిడ్‌రోడ్, హైదరాబాద్

ఇబ్బంది లేకుండా మంచి సర్వీసుకు
వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్
గ్రిల్స్ అండ్ విండోస్
తయారు చేయువారు:
శ్రీ వెంకటేశ్వర రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
నెం: 1. మ్యాలోయిగూడ, సికింద్రాబాద్.
ఫోన్: 74878

సంపుటి : 14 సంచిక 84 • సికిందరాబాద్ 29—12—1973 శనివారం • 4 పేజీలు : 14 పైసలు

అసెంబ్లీ సమావేశం తర్వాతనే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగే సూచన

పుదుచ్చేరి మంత్రివర్గ రాజీనామాకై కాంగ్రెస్ నాయకుని డిమాండు

మద్రాస్, డిసెంబర్ 28 (పి. టి. ఐ)

పాండిచేరి మాజీముఖ్యమంత్రి నాయకత్వంలో రద్దయిన డి. ఎం. కె. మంత్రివర్గం రాజీనామా ఇవ్వాలని పుదుచ్చేరి విధానసభలోని కాంగ్రెస్‌పార్టీ నాయకుడు వి. వన్నియంకోరారు.

ఇద్దరు మంత్రులు ఒక డి. ఎం. కె. శాసన సభ్యుడు రాజీనామా చేసి అన్నా డి. ఎం. కె. లో చేరడం తో విధానసభలో డి. ఎం. కె. మెజారిటీని కోల్పోయినదని 30 మందికల సభలో స్పీకర్‌ను కలుపుకొని అధికార పక్షం బలం పదమూడుమంది మాత్రమేనని ఆయన తెలిపారు.

ఇద్దరు మంత్రులు ఒక ఎం. ఎల్. ఎ. రాజీనామా చేసినట్లు తమకు రేడియోవార్తల ద్వారానే తెలిసినదని పుదుచ్చేరి ముఖ్యమంత్రి రాష్ట్రి డి. ఎం. కె, కన్వీనర్ వరుక్ మారికర్ తెలిపారు.

శాసన సభ్యుడు పుదుచ్చేరి డి. ఎం. కె. అధ్యక్షుడుగా కమిటి నిర్ణయించి ముఖ్య ఒక ప్రకటనలో ముగ్గురు రాజీనామాల్లో పార్టీకి తలిగిన నష్టం ఏమీలేదన్నారు.

తమ పార్టీ మద్దతు ఇవ్వడం మానివేసిన తర్వాత అధికారపార్టీ పరిస్థితి ఈ విధంగా మారగలదని తాము ఏనాడో ఊహించినట్లు కమ్యూనిస్టుపార్టీ శాసన సభ్యుడు రంగనాథన్ తెలిపారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పథకాలపై కేంద్ర మంత్రులతో వెంగళరావు చర్చలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
న్యూఢిల్లీ, డిసెంబరు 28

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ విషయం అసెంబ్లీ సమావేశం తర్వాత చూస్తానని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ అన్నారు.

రెండవ జాబితాలో ఎవరెవరిని మంత్రులుగా తీసుకొనేదీ అయన హైదరాబాదు బయలుదేరడానికిముందే నిర్ణయించుకుంటారని తెలియవచ్చింది.

అయితే పస్తుతానికిమాత్రం శ్రీ వెంగళరావు మూడు ప్రాంతాలకు ప్రత్యేకంగా ఏర్పాటుచేస్తున్న అభివృద్ధి బోర్డుల అధ్యక్షులుపేర్లను నిర్ణయించడంలో నిమగ్నులై ఉన్నారు.

రాష్ట్రీయ మంత్రులు అధ్యక్షులకు మంత్రులతో సరిసమాన హోదా ఉంటుంది.

ముఖ్యమంత్రి హైదరాబాదుకు బయలుదేరడానికిముందే అధిష్ఠానవర్గంతో చర్చించి కొత్త మంత్రుల పేర్లను నిర్ణయించుకున్న పక్షంలో ప్రాంతీయ మండలుల అధ్యక్షులు నియామకంవల్ల ఏర్పడే పరిణామాలను పరిశీలించడానికై మంత్రివర్గ విస్తరణను కొంత వ్యవధి ఇస్తున్నారని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

అడ్‌హాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా బి.ఎస్. మూర్తి

రాష్ట్ర కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్ష స్థానానికి శ్రీ బి. ఎస్. మూర్తి పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ మూర్తిరాజు పేరును అధ్యక్షుడుగా నియమించడానికి ఆంధ్ర ప్రాంతంలో కొంత విముఖత వ్యక్తమైనా ఈ పదవిని స్వీకరించడానికి ఆయన ఇష్టపడక పోవచ్చు నని కొంటున్నారు. శ్రీమూర్తిరాజు అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. డి. శర్మ సుముఖంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్‌కు బయలుదేరడానికి ముందు గానే రాష్ట్రకాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుని పేరు నిర్ణయించుకోగలమని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు

కేంద్ర మంత్రులతో వెంగళరావు చర్చలు

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చేపట్టవలసిన వివిధ పథకాలపై ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావునేడు కేంద్ర మంత్రులను కలుసుకొని చర్చలు జరిపారని పీ.టి ఐ. తెలుపుతున్నది.

ఇటీవల పార్లమెంటు హాలులో జరిగిన [illegible] శ్రీ వెంగళరావు కేంద్ర మంత్రులతో చర్చించిన అంశాలు ఆయన పర్యటనలో ఆర్థిక వ్యవహారాల మంత్రి శ్రీ టి. ఎ. పాయిని, రక్షణ ఉత్పత్తుల మంత్రి శ్రీ వి. సి. శుక్లాను కలుసుకొని సమాలోచనలు జరిపారు.

రైల్వే మంత్రితో ఆయన వీజీనగర్ నడికుడి రైలుమార్గం, విజయవాడ వాగన్ వర్క్‌షాప్ గురించి చర్చించారు.

పట్నాయక్‌కు ప్రాణ భిక్ష

కేంద్ర మంత్రివర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 28

భార్య, తల్లి వలువురు రాజకీయ నాయకులు. పెక్కు రాజకీయ పార్టీల నుండి అందిన విజ్ఞాపనలను పురస్కరించుకొని, నక్సలైట్ నాయకుడు శ్రీ నాగభూషణం పట్నాయక్ మరణశిక్షను యావజ్జీవ కారాగారశిక్షగా మార్చాలని కేంద్ర మంత్రివర్గం నిన్న నిర్ణయ గైకొన్నది.

క్షమాపణ విజ్ఞాపనను తిరస్కరించి పట్నాయక్ స్వయం సంతకం చేయలేదు అయినా పథాని స్వయంగా పక్షమలచుచేసినందున ఈ నిర్ణయం సాధ్యమైనది.

శ్రీ పట్నాయక్‌కు మరణశిక్ష విధించిన కేసులో మిగిలిన ముగ్గురు నిందితులకు యావజ్జీవకారాగారం విధించారన్నది ఈ నిర్ణయానికి పథానమైన కారణం.

శ్రీ పట్నాయక్‌కు రాజకీయ హత్యా నేరంపై విధించిన శిక్షను మార్చుచేయడం విషయంలో కేంద్రమంత్రివర్గం ఎంతగానో యోచించవలసి వచ్చింది.

అయితే వివిధ రాజకీయ పార్టీలు, శ్రీ ఉదయ ప్రకాశ్ నారాయణ్ వంటి ప్రముఖులు చేసిన విజ్ఞప్తుల దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నది.

పార్లమెంటులో బాంబు వేయ తలపెటిన నలుగురి అరెస్టు

బొంబాయి, డిసెంబర్ 28 (పి టి ఐ)

సమావేశం జరుగుతుండగా పార్లమెంటులో బాంబులు విసరాలని పథకం వేసినట్లు వారని అనుమానించి నలుగురు యువకులను బొంబాయి పోలీసులు అరెస్టు చేశారు.

వారినుండి కొన్ని బాంబులను, బాంబులను తయారు చేయడానికి ఉపకరించే పదార్థాలను పోలీసులు స్వాధీనపరుచుకొన్నారు.

ప్రేరకుల గ్యాంగ్‌లీనుండి బాంబులు విసరాలనేది వారి సంకల్పమట.

నిర్బంధితుల పేర్లను పోలీసులు తెలుపలేదు, ఏ దైనా రాజకీయ పార్టీకి ఈయత్నంతో సంబంధం ఉన్నదేమో తెల్సుకోవడానికై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

బస్సు ట్రక్కుతో ఢీకొని ముగ్గురి మృతి

బారాబంకి, డిసెంబర్ 28 (పి టి ఐ)

పల్లారి గ్రామం సమీపాన ఒక మినీ బస్సు ట్రక్కును ఢీకొనగా ఒక స్త్రీతోసహా ముగ్గురు మరణించారు, మరి 12 మంది ప్రయాణీకులు గాయపడ్డారు.

వాణిజ్య విస్తరణ చర్యలపై భారత, న్యూజిలాండ్ ప్రధానుల చర్చలు

పశుగణాభివృద్ధి పథకాలకు తోడ్పాటుకై నార్మన్ కిర్క్ వాగ్దానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

ఉభయదేశాలమధ్య వాణిజ్యాభివృద్ధికై గైకొనవలసిన చర్యలను గురించి భారత, న్యూజిలాండ్ ప్రధానమంత్రులు నేడిక్కడ సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

వాణిజ్య సమస్యలపై చర్చలు జరిపే నిమిత్తం పరస్పరం వాణిజ్య ప్రతినిధి వరాలను పంపించుకోవాలని నేటి చర్చల్లో ఒక సూచనవచ్చింది.

శ్రీమతి ఇందిరాగాంధీకి, నార్మన్ కిర్క్‌కు ఈ ఉభయపక్ష చర్చలలో ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలవారు తోడ్పడినారు

భారత దేశంలో పశుగణాభివృద్ధికై తలపెట్టిన పథకాలను ఉభయదేశాల ప్రతినిధులు పరిశీలిస్తుండడం జరుగుతుందని చర్చల అనంతరం న్యూజిలాండ్ ప్రధాని పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

పశుగణాభివృద్ధి విషయంలో ఇప్పటికే కొంత కృషి జరిగినదనీ, 45ఆలోచనలను న్యూజిలాండ్ భారత దేశానికి పంపుతుందని ఆయన అన్నారు.

వ్యవసాయోత్పత్తి పెంచడానికై న్యూజిలాండ్‌లో దేనినట్లుగానే పరిశ్రమల క్షేత్రాలను ఏర్పాటు చేసే విషయం పరిశీలించ [illegible]

ప్రధాని ఇందిరాగాంధీతో తమ చర్చలు అత్యంత ప్రయోజనకరమైనవనీ, దీనివల్ల ఉభయదేశాల మధ్య మైత్రి పటిష్టమైనదనీ ఆయన అన్నారు

న్యూజిలాండ్ నూతన విధానాలను, ఆసియాలో, ఆగ్నేయాసియాలో పరిస్థితి గురించి తమఅవగాహనను వివరించడానికి ఈ చర్చల చల్ల వీలు కలిగిందని ఆయన అన్నారు. ఇటీవల తాను సందర్శించిన దేశాలను గురించి తమ అభిప్రాయాలను ప్రధాని ఇందిరకు వివరించామని కూడా ఆయన పేర్కొన్నారు

(నిన్న ఢిల్లీకి రావడానికి ముందు ఆయన న్యూగినీ, ఇండోనేషియా, మలేసియా, సింగపూర్‌లను సందర్శించారు).

భారతదేశ విధానాలను అనుకూలాలను, ఇరుగు పొరుగు దేశాలతో, ఇతరదేశాలతో సంబంధాలను పెంపొందించుకోవడంలో కలిగిన అనుభవాలను తెలుసుకొనే అవకాశం లభించినదనీ ఆయన అన్నారు.

నేటి చర్చలలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, సహాయమంత్రి శ్రీ సురేంద్ర పాల్‌సింగ్, ఉభయదేశాలకున్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

ప్రపంచ వ్యవహారాల మండలిలో ప్రసంగం

తమ ముందు సరవరాకు సంబంధించిన సంక్షోభం నెలకొన్నదృష్ట్యా ప్రపంచ ఆర్థికరంగాన అవసరాలను తట్టుకోవడానికి గాను 'మారిన రూపాలలో సంపదింపులు, సహకారం' అవసరమనీ న్యూజిలాండ్ ప్రధాని కిర్క్ సూచించారు

ప్రపంచ వ్యవహారాల భారతీయ మండలి సమావేశంలో నేడు ఇక్కడ మాట్లాడుతూ ఆయన పైవిధంగా సూచించారు.

వివిధదేశాలు పరస్పరం ఆధారపడవలసినదిగా నేటి ప్రపంచవ్యవస్థ మారడంతో, వాణిజ్యంలో ప్రధానమైన దేశాలు, కీలక ప్రాధాన్యతగల వస్తువులను ఉత్పత్తిదేశాలు గైకొంటున్న నిర్ణయాలు ఏవిధంగా ఇతర దేశాల ఆర్థికవ్యవస్థకు తరంగతరంగా పరిణమిస్తున్నాయని ఆయన వివరించారు.

అంతర్జాతీయ రంగంలోని ఆర్థికసంక్షోభాలవల్ల విపరీతంగా దెబ్బతినేదీ తరుగుతున్న వర్తమానదేశాలేనని తమదురుసంధోరం కొనసాగితే అది మరింత స్పష్టమవుతుందని ఆయన చెప్పారు.

తమదు ఉత్పత్తి, పంపిణీ ఒక పరిధిలో సాగడంవల్ల వర్తమానదేశాలు దెబ్బతింటాయని ఆయన చెప్పారు. అంతేకాక, సంపన్నరాజ్యాల పరిశ్రమల ఉత్పాదక శక్తి, తత్ఫలితంగా ప్రపంచ వాణిజ్యం తగ్గి, వర్తమానదేశాల ప్రధాన ఎగుమతి అయిన వస్తువులకు గిరాకీ పోయి పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు.

ఆపరిస్థితిని నివారించిన కొత్తపద్ధతులను అన్వేషించాలని ఆయన సూచించారు.

నగరంలో భారీయెత్తున కల్తీనూనె స్వాధీనం

హైదరాబాద్, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు నగరంలోని రెండునూనె మిల్లులపై ఆకస్మికంగాదాడిజరిపి, పెద్దమొత్తంలో అమ్మడానికి సిద్ధంగా ఉంచిన కల్తీ కేసరి శనగ నూనెస్వాధీనం చేసుకొని మిల్లులకు సీలువేయించారు.

పోషకాహార వ్యవహారాలశాఖీయసంస్థకు చెందిన పరిశోధకుల బృంద మొకటిమంత్రి వెంట ఉంది. ఈ బృందం అక్కడి కర్కడే వేరుపనగనూనెను పరిశీలించి అది కల్తీ అయినట్టు నిర్ధారణ చేసినది.

ఇలా కల్తీ అయిన నూనెనుబాడడంవల్ల ఆరోగ్యం చెడిపోవడమేకాదుండామరణాలు కూడా సంభవించే ప్రమాదముంది.

అమాయక ప్రజల్ని పాలాలతో కొలగాడ మాడే ఇలాంటి మిల్లర్లపై కఠిన చర్యలు గైకొనవలసిందిగా ఆయన ఆరోగ్య వైద్య శాఖను ఆదేశించారు. ఆహార పదార్థాలను తయారుచేసే [illegible] ఇదేలాంటి మెరుపుదాడులు జరపాలని కూడా ఆయన అధికారులను ఆదేశించారు.

ఇండియాతో సంబంధాల మెరుగుదలకు అమెరికా నిరంతర ప్రయత్నాలు

పి. ఎల్. 480 నిధులపై కుదిరిన ఒప్పందాన్ని నాందిగా భావిస్తున్నామని కిసింజర్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 28 (పి టి.ఐ)

పి. యల్. 480పథకం నిధుల గురించి భారత దేశంతో ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందం ఇరు దేశాల మధ్య సంబంధాల మెరుగుదలకు నాందిగా అమెరికా ప్రభుత్వం భావిస్తున్నదని అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ నిన్న చెప్పారు.

అమెరికా విదేశాంగ విధానంపై విలేకరుల గోష్ఠిలో ప్రశ్నలకు కిసింజర్ సమాధానాలు ఇచ్చారు భారత దేశంతో సంబంధాలు మెరుగు పడుతున్నట్టు భావిస్తున్నారా అన్న ప్రశ్నకు ఆయన పై విధంగాజవాబు చెప్పారు.

కిందటి బంగ్లాదేశ్ విమోచన పోరాటకాలంలో అమెరికా విదేశాంగవిధానం భారత దేశానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌పట్ల మొగ్గుచూపినప్పటి నుండి అమెరికాప్రభుత్వ ప్రతినిధి ఇంత ప్రోత్సాహకరంగా ప్రకటన చేయడం ఇదే ప్రప్రథమమని భావిస్తున్నారు. ప్రపంచంలోని ప్రధాన దేశాలలో భారత దేశం ఒకటని అమెరికా సర్వదా పరిగణిస్తున్నది. వర్తమాన దశలో భారతదేశం ప్రముఖ ప్రజాస్వామిక దేశం. పెక్కు ఇతర దేశాలకు మార్గదర్శకమైనది అని కిసింజర్ అన్నారు.

భారత - అమెరికాల మైత్రికి సుదీర్ఘ చరిత్ర కలదనీ, జాతీయ ప్రయోజనాలకు సంబంధించినంతవరకు ఇరు దేశాల మధ్య ఏళ్లాంటి పరిద్వంద్వంలేదని ఆయన చెప్పారు. అందువల్ల భారత దేశంతో సంబంధాలను మెరుగుపరచుకోవడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నాలు సాగించినదనీ, భారత దేశం కూడా సముఖంగా ప్రతిస్పందించినదని భావిస్తున్నానని కిసింజర్ అన్నారు.

పి. ఎల్ 480 పథకం నిధులపై ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందం ముఖ్యమైన విషయం. ఇరుదేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచుకొనే నిరంతర కృషికి తొలి చర్యగా ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన చెప్పారు.

భారత-అమెరికా సంబంధాలలో నిర్మాణాత్మకమైన సహకార అధ్యాయం ఇప్పుడు ప్రారంభమైందని భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ కొద్ది రోజుల కిందట పార్లమెంటులో చెప్పిన సంగతి పాఠకులకు విదితమే.

సోవియట్ యూనియన్, యూరప్, జపాన్‌లతో అమెరికా సంబంధాలతోసహా వివిధ అంతర్జాతీయ విషయాలపై ప్రశ్నలకు కిసింజర్ జవాబు చెప్పారు.

పశ్చిమాసియా సమస్య విషయంలో సోవియట్ విధానం "బాధ్యతా యుతంగా" ఉన్నంతకాలం అమెరికా-సోవియట్ సంబంధాలు మెరుగుగా ఉండడం సౌకర్యమని కిసింజర్ చెప్పారు.

జనవరి 2 నుండి 11 వరకు రాష్ట్ర హైకోర్టుకు సెలవులు

హైదరాబాద్, డిసెంబర్ 28 (పిటిఐ)

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు జనవరి 2వ తేదీ బుధవారం నుండి 11వ తేదీ శుక్రవారం వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు.

ఈ కాలంలో అత్యవసరంగా పరిశీలించవలసిన దరఖాస్తులను న్యాయమూర్తి శ్రీ వెంకటాచలపతి 3వ తేదీ గురువారంనాడు 8వ తేదీ మంగళవారంనాడు ఉదయం 10.30గంటలకు హైకోర్టులో పరిశీలిస్తారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రధాని ఇందిరతో సోవియట్ మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

ఉభయదేశాలమధ్య సాంకేతిక సహకారానికి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేయడానికై ఇక్కడికి వచ్చిన సోవియట్ యూనియన్ పారిశ్రామికశాఖామంత్రి శ్రీ బ్రాట్‌చెంకో నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరిపారు.

చలిగాలులవల్ల ఢిల్లీలో మరి ముగ్గురి మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (పి టి.ఐ)

ఢిల్లీనగరంలో ప్రస్తుతం కొనసాగుతున్న చలిగాలులవల్ల నేడు మరో ముగ్గురు వ్యక్తులు మృతిచెందారు. శీతాకాలం ప్రారంభమైన నాటినుండి చలిగాలులవల్ల రాజధానిలో మృతి చెందినవారి సంఖ్య దీనితో 18కు చేరుకుంది.

పాలంలో పొగ మంచు కారణంగా విమానం మద్రాసుకు తిరిగి రాక

మద్రాసు, డిసెంబర్ 28 (పి టి ఐ)

పాలం విమానాశ్రయంలో మంచు దట్టంగా అలుముకున్న కారణంగా నిన్న సాయంత్రం ఢిల్లీనుండి ఢిల్లీకి అరగంట ఆలస్యంగా బైల్దేరిన బోయింగ్ 737 విమానం రెండున్నర గంటల అనంతరం చెన్నపట్నం తిరిగి వచ్చింది. ఈ విమానంలో 68 మంది ప్రయాణికులు ఉన్నారు.

నేడు 68 మంది ప్రయాణీకులతో ఈ విమానం ఉదయం 11.50 గంటలకు బైల్దేరి వెళ్లింది.

జయప్రకాశ్ కలకత్తా పయనం

మద్రాసు, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

ఛాదికల్ హ్యూమనిస్టుల మహా సభను పురస్కరించే నిమిత్తం సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడినుండి కలకత్తాకు విమానంలో వెళ్ళారు.

పయోగాత్మకంగా కొత్త పెట్టుబడి పథకాలు

ఏమనగ సిబ్బంది సమ్మతి

ఒప్పందం ముసాయిదాపై సోమవారం తిరిగి చర్చలు జరిగే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

ఇండియన్ ఎయిర్‌లైన్స్ ప్రవేశపెట్టిన కొత్త పెట్టుబడికి సుమారు 11వేల మంది సభ్యత్వంగల రెండు సిబ్బంది సంఘాలు నేడు సమ్మతిని తెలియజేశాయి.

ఈ ఒప్పందం కుదిరిన వారినుండి 18 రోజులపాటు కొత్త పెట్టుబడి ప్రయోగాత్మకంగా అమలు జరపడానికి వారు అంగీకరించారు.

దుబారా ఖర్చును అరికట్టే విధానాలను అమలుజరిపే హక్కు యజమాన్యానికి చట్టరీత్యా ఉన్నదనే విషయాన్ని కూడా ఈ సిబ్బంది సంఘాలు అంగీకరించాయి.

ఈ అంశాలతో ఒప్పందం ముసాయిదాను సిబ్బంది సంఘం నేడు ఎయిర్‌లైన్స్ అసోసియేట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. సత్యమూర్తికి అందజేసింది. ఇంజనీర్ల సంఘం కూడా ఇదేరీతిలో ఒక ముసాయిదాను యాజమాన్యానికి అందజేసిందని సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.ఆర్.దాస్ గుప్త చెప్పారు.

సిబ్బంది సంఘాలు అందజేసిన ఒప్పందం ముసాయిదాను పరిశీలిస్తామనీ, అయితే కొన్ని ముఖ్యాంశాలపై యాజమాన్యం ఇదివరలో ప్రకటించిన నిర్ణయంలో మార్పుండక పోవచ్చునని యాజమాన్యం తెలియజేసింది.

యాజమాన్యానికీ, సిబ్బంది ప్రతినిధులకూ మధ్య వచ్చే సోమవారంనాడు మరోసారి చర్చలు జరుగుతాయనీ, పైలట్ సంఘంతో నేడు జరగవలసిన చర్చలు కూడా సోమవారానికే వాయిదా వేయడం జరిగిందనీ యాజమాన్యవర్గాల అధికార ప్రతినిధి చెప్పారు.

యాజమాన్యంతో సహకరిస్తామని లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చిన ఎయిర్‌లైన్స్ సిబ్బంది సుమారు 2700 మంది నేడు తమ పనులకు హాజరైనారు.

(మిగతా 2వ పేజీలో)

బొంబాయి జవళిమిల్లు కార్మికుల జీతాల హెచ్చింపు

బొంబాయి, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

బొంబాయిలో ప్రయివేట్ రంగానకడివే 41 జవళిమిలుల కార్మికులకు నూతన సంవత్సరం నుండి జీతాలు పెరుగుతాయి.

బి.ఎన్.టి.యు.సి నాయకత్వానగల రాష్ట్రీయ మిల్‌మజ్దూర్ సంఘం బొంబాయి మిల్లు యజమానుల సంఘానికిమధ్య ఈ మేరకు నేడిక్కడొక ఒప్పందం కుదిరినది.

మూడు సంవత్సరాలపాటు అమలులో ఉండే ఈ ఒప్పందంవల్ల లక్షా 64 వేల మంది జవళిమిలు కార్మికులకు, 75600 మంది క్లర్కులు ఇతర సిబ్బందికి ఎనిమిది శాతం జీతం పెరుగడమేకాకుండా ఇతర సౌకర్యాలుకూడా లభిస్తాయి. దీనివల్ల మిల్లు యజమానులపై మొదటి సంవత్సరం అంత 197లక్షలరూపాయల కోట్లు, ఆతర్వాత సంవత్సరం రెండుకోట్ల రూపాయలమేర అదనపు భారం పడుతుంది.

ఈ ఒప్పందాన్ని హృదయపూర్వకంగా అంగీకరించి, కమ్యూనిస్టువాది అధ్యక్షుడైన గిర్ని కామగార్ యూనియన్ ఈవిధంగా 80వ తలపెట్టిన సమ్మెలో పాల్గొనవద్దని బొంబాయి ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రజనీపటేల్ నేడు జవళిమిల్లు కార్మికులకు విజ్ఞప్తి చేసారు.

పభుత్వ అధ్యర్థానగల మరో 11జవళిమిలుల కార్మికులకుకూడా ఈ ఒప్పందం కుదురుపాయాలను విస్తరింప జేయడానికి చర్చలు జరుగుతున్నట్టు ఆయన చెప్పారు.

మిల్ మజ్దూర్ యూనియన్ తిరస్కృతి

రాష్ట్రీయ మిల్ మజ్దూర్ సంఘం బొంబాయి మిల్లు యజమానుల సంఘానికి మధ్య నేడిక్కడ కుదిరిన ఒప్పందాన్ని సి. ఐ. టి యు. నాయకత్వానగల మిల్ మజ్దూర్ యూనియన్ తిరస్కరించినది అనుకున్న ప్రకారం ఈ వేల 80వ జవళి కార్మికుల సమ్మె జరిగి తీరుతుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.కె నేడి రాత్రి ఒక ప్రకటనలో స్పష్టం చేసారు.

ఈజిప్టు, ఇజ్రాయిల్ మధ్య సైనికుల పరటాయింపు సమస్యపై ఒప్పందం

కైరో, డిసెంబరు 28 (రాయిటర్)

సూయజ్ కాలువ పొడవునా, తూర్పు, ఇజ్రాయిల్ సైన్యాలు ఆక్రమించుకుని ఉండిపోయిన సైనికుల పరటాయింపు సమస్యపై గత మూడురోజులుగా నేడు రెండవసారి జరిగిన చర్చలో ఉభయసైన్యాల అధికారుల మధ్య ఒప్పందం కుదిరింది.

మాయజ్ కాలువ ప్రాంతంలో అత్యవసరంగా నేడు విహరించిన ఇజ్రాయిల్ విమానాన్ని ఈజిప్షియన్ విమానాల విధ్వంసక శక్తమ్ములు కూల్చివేశాయని ఈజిప్టు సైనికాధికార ప్రతినిధి నేడు పకటించారు కాని టెలిఅవివ్‌లో ఇజ్రాయిల్ సైనికాధికార ప్రతినిధి ఈవార్తను ఖండించారు.

ఉద్యోగుల సమ్మెపల్లె ఎల్.ఐ.సిలో పనిస్తంభన

బొంబాయి, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

వివిధ రాజకీయపార్టీల నాయకత్వానగల ఐదు సిబ్బంది సంఘాలు సమర్థించిన అర్థరాత్రి పత్రంలోని అంశాల పూరన కై దేశమంతటా కనీ 40 వేల మంది ఉద్యోగులు లాంఛనప్రాయంగా సమ్మెచేయడంతో జీవితబీమా కార్పొరేషన్ కార్యాలయాల్లో నేడు పని స్తంభించిపోయింది.

సమ్మెచేస్తున్న కార్పొరేషన్ ఉద్యోగులు వందలాదిమంది బొంబాయిలో ఊరేగింపులు జరిపి తమతమ కార్యాలయాలఎదుట సభలు జరుపుతున్నారు.

సిబ్బంది కోర్కెలను సంతృప్తికరంగా పరిష్కరించడానికి తగిన ఆర్థికస్థోమత కార్పొరేషన్‌కు ఉన్నదనీ, అయితే చర్చలు జరపడానికి సంబంధించి కార్పొరేషన్ స్వేచ్ఛను కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ అరికడుతున్నదని సిబ్బంది సంఘాల ప్రతినిధులు చెప్పారు.

వేతనాల స్కేళ్ళ సవరణ, ఇతర లాభాల కల్పనతోసహా పరిష్కారపరిశీలనకు సిబ్బంది సంఘాలకు మేనేజ్‌మెంటు ప్రాథమిక మార్గాలను సూచించిందని కార్పొరేషన్ ప్రతినిధి చెప్పారు.

"పని లేదనప్పుడు, జీతంలేదని" సూత్రం ప్రకారం ఆందోళన కొనసాగితే మినహాయిస్తామని ఉద్యోగులకు మేనేజ్‌మెంటు నోటీసులు జారీచేసింది.

నగరశాఖ ప్రకటన

హైదరాబాద్: సిబ్బంది కోర్కెలను అంగీకరించకుండా మేనేజ్‌మెంటు 'మొండి' వైఖరి ప్రదర్శించడంపట్ల నిరసనగా అఖిల భారత ఎల్. ఐ. సి సిబ్బంది సమాఖ్య పిలుపుపై హైదరాబాద్, మచిలీపట్టణం డివిజన్‌లలోని సిబ్బందికూడా నేడు సమ్మె చేసినట్లు ఇక్కడి సంఘం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 8వ తేదీనుండీ సిబ్బందినపాయ నిరాహారపు ఉద్యమం జరుపుతున్నారు.

సిబ్బంది అభ్యర్థనలను, సాధించుకోవాలనే పట్టుదలను మేనేజ్‌మెంటు అర్థం చేసుకోలేకపోతే ఆందోళనను తీవ్రం చేయడం తప్ప మార్గంలేదని ఆ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఎన్నికల పొత్తుపై వచ్చేనెల 3,4 తేదీల్లో అన్నాడీఎం కె నిర్ణయం.

మద్రాసు, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

పుదుచ్చేరిలో అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లోను లోక్‌సభకు జరిగే ఉపఎన్నికలలోను, కోయంబత్తూరు నుండి అసెంబ్లీకి, లోక్‌సభకు జరిగే ఉపఎన్నికలలోను ఏ పార్టీలతో పొత్తుపెటుకోవాలనే విషయంపై అన్నాడీ. ఎమ్.కె. వచ్చేనెల 3, 4 తేదీలో నిర్ణయం గైకొంటుంది.

అన్నాడీ.ఎమ్ కె నాయకుడు శ్రీ ఎమ్. జీ రామచంద్రన్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ ఈవిషయం చెప్పారు.

కోయంబత్తూరు లోక్‌సభ సీటుకు పుదుచ్చేరి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లకు సంబంధించిన విషయంపై పార్టీ జనరల్ కౌన్సిల్ వచ్చేవేళ 3, 4 తేదీలో ఒక నిర్ణయం వస్తుందనిమాత్రం ఆయన చెప్పారు

ఆంధ్రభూమి
ఉత్పత్తి ఖరీదు అధికంగా పెరిగిపోయిన దృష్ట్యాను, ముందుకు కూడా పెరిగే సూచనలు కనబడుతున్నందువలనను 1974 జనవరి 1వ తేదీ నుంచి మా పత్రికను రెట్లన్నిటిపై 20 శాతం సర్చార్జి అదనంగా విధింపబడును
మేనేజిమెంటు

పంచాంగం

శనివారం, డిసెంబరు 29

స్వస్తిశ్రీ చాంద్రమాన ప్రమాది నామ సంవత్సర పుష్య శుక్ల దశమి ఉదయం గం॥ 7.05 నిం॥ వరకు తదుపరి పంచమి దనిష్ఠ సాయంత్రం గం॥ 4.59 నిం॥ వరకు తర్వాత శతభిషం వర్జ్యం రాత్రి గం॥ 12.52 నిం॥ నుండి గం॥ 2.37 నిం॥ వరకు.

ఉదయం ఏ కొత్త ప్రయత్నములూ శుభము కాదు

ప్రయాణములు, ఉద్యోగ ప్రయత్నములు, స్పెక్యులేషన్, వ్యాపారంగమనం, బంధువిషయములు, గృహనవనియందుమార్పులు శుభ ప్రతిపత్తుల నీయజాలవు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు మారుటకు కొనుకోలుచేయుటకూ, బహిరంగ సభలకూ శుభము.

వ్యాపారరంగం:— నెమ్మది, బంగారములు స్థిరములు, షేర్లు యథాతథముగా నుండును. మూలధనం, మూలధనంలో ధర తగ్గును. వ్రతి: జనవనార, ధర పెరుగును.

ఆంధ్రభూమి

శనివారం, 29 డిసెంబర్, 1978

చేదు చక్కెర కథ

ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, పుదుచ్చేరి రాష్ట్రాలలో ఎన్నికల పోలింగ్ తేదీలను ఎలక్షన్ ప్రధానాధికారి నిర్ధారించి ప్రకటించారు. అన్నిటిలో ఉత్తర ప్రదేశ్ అనేది మహిమాన్వితమైన భరావతము వంటిది. అక్కడ పోలింగ్‌కు ఫిబ్రవరి 24, 26 తేదీలు నిర్ణయించారు. విలేకరుల వృత్తాంతం ప్రకారం ఉత్తర ప్రదేశ్‌లో ఇంకా ఎన్నికల ప్రచారం వేడి అందుకోలేదట. జనం చలిబాధకు తట్టుకోలేక వణుకుతున్నారు:— ఎన్నికల జ్వరం ఆవహించలేదనడం భ్రాంతి:— కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంవారు ఈ విషయంలో ఎప్పుడో కదిలారు:— ఓటర్లమీద మత్తుమందు చల్లే చిట్కాలన్నీ ప్రయోగిస్తున్నారు. భారత రాజకీయాల నియతి ప్రకారం ఉత్తరప్రదేశ్ ఎవరి గుప్పిట్లో ఉంటే వారి గుప్పిట్లోనే యావద్భారతమూ ఉంటుంది:— ఈసారి అక్కడ కాంగ్రెస్‌వారికి ఎదురుగాలి బలంగా వీస్తున్నది.— ఆ సంగతి అగ్రనాయకులకు పూర్తిగా తెలుసు కనుకనే అన్ని విధాలా శాస్త్రత్రులుపడి విజయానికి కావలసిన శస్త్రాస్త్రాలన్నీ సమకూర్చుకుంటున్నారు. ఓటర్లను సమ్మోహితులను చేయాలంటే ఇతరసాధన సంపత్తితో బాటు జేబు ఖర్చులకోసం తాడి ప్రమాణాన ధనరాసులుకావాలి:— వశీకరణఅనేది ప్రేమలోనయినా రాజకీయాల్లో నయినా ఖర్చుతో కూడిన వ్యవహారం:— అయితే అదృష్టవశాత్తు కాంగ్రెస్‌వారికి డబ్బు సమస్య అనేది ఎన్నడూ ఉండదు. అగ్రనాయకత్వం ధన సేకరణ విషయంలో జోరుగా ముందుకు సాగుతున్నది.— ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ గారు ఓటర్లపట్ల తన వంతు ధర్మాలను చక్కగా నిర్వహిస్తున్నారు:— ఆహార ధాన్యాల రేషను రెండున్నరరెట్లు పెంచారు. శిరసనాయకులు సమృద్ధిగా ఎంత కావలస్తే అంత ప్రజలకు దొరికే ఏర్పాట్లు చేసారు — సిమెంటు రసాయన ఎరువులు— ఒకటేమిటి ఉత్తరప్రదేశ్‌లో నేడు ఏ వస్తువు కయినా సరే కొరత అనేది లేదు:— కొరతల పీడకలనుండి జనాన్ని సమృద్ధి స్వప్నలోకంలోకి అమాంతం తరలించారు. ఎన్నికలు మధుర స్వప్నాలు రెండు ఒకేసారి ముగుస్తాయనేది విషయాంతరం:— అక్కడి ప్రజలకు కాంగ్రెసు వారికి స్వస్తి వాచకం సంగతం మనవిధి:— ప్రజలదగ్గర వోట్లు ఉన్నాయి పాలకుల దగ్గర ప్రజలకు సుఖాలు పంచిపెట్టే శక్తి ఉన్నది. వాళ్ల గొడవ వాళ్లు చూసుకుంటున్నారు.

అయితే ఈ వ్యవహారంలోకి పరోక్షంగా మొత్తం దేశాన్ని పాలకులు లాగడం ఒక్కటే కాస్తంత బాధగాఉంది:— చక్కెర ధర అనే సమస్యతో ఉత్తర ప్రదేశ్ ఎన్నికలను పాలకులు మొత్తం దేశానికి లంకెవేసారు — క్రిందటి పదహారవ తేదీన కేంద్రం కేవలం ఒక ఎగ్జిక్యూటివ్ ఫర్మానాద్వారా చక్కెర మీద ఎక్సయిజ్ సుంకాన్ని పెంచింది. ఆ మర్నాడు లోక్ సభలో జరిగిన గొడవ, ప్రతిపక్షాల వాకౌటు రాజకీయ పరిశీలకులకు తెలుసును:— ఎక్సయిజ్ సుంకం అనే ప్రక్రియద్వారా యు. పి. చక్కెర మిల్లుల యజమానులకు రెండు మూడు వందల కోట్ల రూపాయల అదనపు లాభాలను పళ్ళెరంలో పెట్టి అందించినట్లయిందని ప్రతిపక్షాల వారు విమర్శించారు:— అందులో కొంత భాగాన్ని కాంగ్రెసువారికి పంచడానికి మిల్లుయజమానులు అంగీకరించారని ప్రతిపక్షాల వారు ఆరోపించారు.— చిరకాలం నుండి మన దేశంలో చక్కెర రాజకీయాలనేవి తెర వెనుక నడుస్తున్నాయి:— అరబ్బులకు కనీసం హరి దృష్టిలో సమంజసమని పించే ఆదర్శాలేవో ఉన్నాయి:— మన చక్కెర రాజకీయాలలో అసాంతం అవినీతి దనత్రృష్ణా తప్ప మరేమీలేవు:— చక్కెర ఉత్పత్తి పుష్కలంగా జరుగుతున్నప్పటికీ, అధికోత్పత్తితో బాటు ధరవిపరీతంగా పెరగడం గమనార్హం:— క్రిందటిసంవత్సరం 45 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి జరిగింది.— స్వేచ్ఛా విక్రయం అనే పేరిట యథేచ్ఛగా బ్లాక్‌మార్కెట్ సాగించడానికి మిల్లు యజమానులకు ప్రభుత్వం అనుమతించింది:— కిలోబోలు చక్కెరలో గూడా కొంత గారడీచేసి బ్లాక్ మార్కెటుకు తరలిస్తున్నారు:— అక్రమ లాభాల్లో కొంతభాగాన్ని కాంగ్రెసువారు పార్టీ ఖర్చులకుగాను స్వీకరిస్తున్నారు:— ఉభయులూ కలిసి దేశ ప్రజలను పీడిస్తున్నారు:— చక్కెర పరిశ్రమను జాతీయం చేయాలని ఏ. ఐ. సి. సి. చాలా సార్లు తీర్మానించినా అవికాగితాలమీద మాత్రమే ఉంటాయి. ఉత్తర ప్రదేశ్‌లో చక్కెర మిల్లు యజమానులూ చెరకు ఉత్పత్తిదార్లూ కలసి రాష్ట్రప్రభుత్వాన్ని తప గుప్పిట్లో ఉంచుకుంటే ప్రభుత్వం వాళ్ల సంతృప్తికోసం అర్థరహితంగా చక్కెర ధర పెంచి దేశ ప్రజలనందరినీ పీడిస్తున్నది:— మనం వినియోగించే ప్రతిచెంచా చక్కెరలోనూ కాంగ్రెసువారికి అందే విరాళం కొంత ఉంది. అందుకే చక్కెర నేడు మనకు చేదుగా పరిణమించింది:— మన చేత ఇలా బలవంతంగా చేదు చక్కెర పాలకులు ఎందుకు తినిపిస్తున్నారో తెలుసుకుంటే బాధాకరంగా ఉంటుంది — మనం ఏమి అపరాధం చేశామని ఈ రంధన విధిస్తున్నారో పాలకులు సెలవిస్తారా?

షాదనగర్ "జనరంజని" సాంస్కృతిక సంస్థ ప్రారంభోత్సవం

షాదినగర్, డిసెంబర్ 28

ఇక్కడ ఏర్పాటయిన "జనరంజని" సాంస్కృతిక సంస్థకు పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ పి. అమర్‌నాథ్‌రెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. మహబూబ్ నగర్ జిలా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. లక్ష్మారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. జగదీశ్వర్ అతిథులకు స్వాగతం చెప్పారు.

నాటికల ప్రదర్శనల అనంతరం సంస్థ సహాయ కార్యదర్శి శ్రీ జి. ఆర్. విద్యాసాగర్ వందన సమర్పణ చేశారు.

జనసమ్మేళనాల మిల్లులలో జనవరి 14నుండి సమ్మె

హైదరాబాద్, డిసెంబర్ 28

దేశమంతటా జనసమ్మేళనాల మిల్లులలో పద్నాలుగవ తేదీన ప్రారంభం కానున్న నిరవధిక సమ్మెలో పాల్గొనడానికి సిద్ధం కావాలని రాష్ట్రంలోని జనసమ్మేళనాల మిల్లు కార్మికులకు ఏ.పి.టి.యు.సి కార్యదర్శి శ్రీ ఎం.వి.ఎస్. కపర్దీ విజ్ఞప్తి చేశారు.

సమ్మెను నివారించడానికై కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రమణాధరెడ్డి సూచించిన రాజీ సూత్రాన్ని మిల్లు యజమానులు ప్రతిపాదించారు కాని పూర్తి స్థాయిలో ఈ భారం రోజుకు లక్షల రూపాయలు కిందటి మిల్లులో జరిగిన త్రైపాక్షిక చర్చలు విఫలమైనాయి.

దేశమంతటిలో పశ్చిమ బెంగాల్ తరువాత మన రాష్ట్రంలోనే జనసమ్మేళనాల మిల్లు కార్మికుల సంఖ్య అధికం. మనరాష్ట్రంలో ఈ పరిశ్రమలో దాదాపు 15 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. పశ్చిమ బెంగాలులో ఈ పరిశ్రమలో పనిచేసే కార్మికుల వేతనాలకంటె మన రాష్ట్రంలో ఈ పరిశ్రమలో పనిచేసే కార్మికుల వేతనాలు తక్కువగా ఉన్నాయి.

విద్యుదంస నెల్లిపర్స మిల్లులలో కార్మికులకు పూర్వం పశ్చిమ బెంగాల్‌తో సమానంగా వేతనాలు చెల్లించేవారు కాని 1969 సంవత్సరం తరువాత తగ్గించివేసారు పశ్చిమ బెంగాల్‌లో యాజమాన్యం కార్మికులు కుదుర్చుకున్న ఒప్పందం దేశంలోని మిగతా ప్రాంతాలకు వర్తించరని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నాటి నుండి ఈ మిల్లులలో చెల్లించే వేతనాలు పశ్చిమబెంగాల్ కంటె చాలా తక్కువగా ఉన్నాయి. గంటారు కలరంగ్ జూట్‌మిల్లు, ఏలూరు కృష్ణా జూట్ మిల్లులలో చెల్లించే వేతనాలు విద్యుదంస, నెల్లిపర్స మిల్లుల కంటె చాలా తక్కువగా ఉన్నాయి.

పశ్చిమ బెంగాల్‌తో సమానమైన వేతనాల కోసం మన రాష్ట్రంలో జనప పరిశ్రమలో కార్మికులు 1972లో సమ్మె చేయగా రాష్ట్ర ప్రభుత్వ జోక్యం వేసుకొని ఈ సమ్మె విరమింపజేసింది. నాడు ముఖ్యమంత్రిగాఉన్న శ్రీ పి. వి. నరసింహారావు మధ్యవర్తిత్వానికి ఉభయ పక్షాలు అంగీకరించాయి. పశ్చిమ బెంగాల్‌లో సమానమైన వేతనాలను సిఫారుసు చేయనప్పటికీ ఆయన అబద్ధపు కార్మికులు సమ్మతించారు.

కడుపు కత్తయం పెంచాలని ఈ అబద్ధపు ద్వారా ఇచ్చిన అదేశాన్ని విద్యుదంస మిల్లు దిక్కరించింది. ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకొనివచ్చినప్పటికీ రాష్ట్రపతి పాలన కొనసాగుతున్నందున కార్మికులకు ఏమీ చేయలేకపోయారు శ్రీ కపర్దీ తన ప్రకటనలో వివరించారు.

సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థుల స్కాలర్‌షిప్ పెంచాలని విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 28 (ఎ. ఎన్. ఎస్)

సాంఘిక సంక్షేమశాఖ నిర్వహించే హాస్టళ్లలో నివసించే విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్ రేటు మొత్తాన్ని వస్తువు కన్న 40 రూపాయల నుండి 60 రూపాయలకు పెంచాలని మాజీ మంత్రి శ్రీ పి. మహేందర్‌నాథ్, మాజీ శాసన సభ్యురాలు శ్రీ రామస్వామి నిన్న ముఖ్యమంత్రి వెంగళరావుకు విజ్ఞప్తి చేసారు.

ఆహార ధాన్యాలు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోయినవి కాబట్టి ఈ రేట్లు పెంచడం ఎంతయినా అవసరమని ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో కోరారు.

ప్రభుత్వం ఆలస్యంగా పరీక్షలు నిర్వహించినందువల్ల ఫలితాలు వెలువడ్డేవరకు నిరీక్షించినందువల్ల షెడ్యూల్డు కులాల విద్యార్థులు దరఖాస్తు పెట్టుకోవడంలో ఆలస్యమయినదనీ, ఈ విధంగా ఆలస్యం జరిగినందు వల్ల ఈ విద్యార్థులకు హాస్టళ్లలో ప్రవేశం లభించడం లేదని ప్రభుత్వం చేసిన తప్పునకు అమాయకులయిన విద్యార్థులను శిక్షించడం న్యాయంకాదని ఈ విషయంలో ప్రభుత్వం తగు చర్యలు గైకొనాలని ఈ లేఖలో వివరించారు.

బొగ్గునుండి చమురు ఉత్పత్తి చేయడానికి సమూనా కర్మాగారం

వైజ్ఞానిక సాంకేతిక ముసాయిదా ప్రణాళికలో చేర్చినట్టు వెల్లడి

కోయంబటూరు, డిసెంబర్ 28 (పిటిఐ)

బొగ్గునుండి చమురు ఉత్పత్తి చేయడానికి వీలుగా ఒక సమూనా కర్మాగారాన్ని నెలకొల్పే పథకాన్ని వైజ్ఞానిక సాంకేతిక ముసాయిదా ప్రణాళికలో చేర్చారు. ఈ సమూనా కర్మాగారం చమురు ఉత్పత్తి చేయడానికి పనికివచ్చే ముడి పదార్థాన్ని ఐదులక్షలనుండి పదిలక్షల టన్నులమేరకు పారినా ఉత్పత్తి చేస్తుంది.

కెమికల్ ఇంజనీర్స్ సంస్థ 26వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ పారిశ్రామిక అభివృద్ధిశాఖ మంత్రి సి. సుబ్రహ్మణ్యం ఈ సమాచారాన్ని వెల్లడి చేశారు.

ఈ పథకం విపరీతాలను పరిశీలించి దానిని మెరుగుపరచడానికి తగు సలహాలు ఇవ్వవలసినదిగా స్వేచ్ఛగా సలహాలను కోరారు. చమురుకు ప్రత్యామ్నాయంగా బొగ్గును వినియోగించడానికి అత్యవసర ప్రాతిపదికపై ఒక కార్యక్రమాన్ని రూపొందించవలసిన అవసరం ఏర్పడిందని మంత్రి సుబ్రహ్మణ్యం అన్నారు.

హయ్యర్ గ్రేడ్ టీచర్లకు సెలక్షన్ గ్రేడ్‌ను వర్తింపజేయాలని విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబర్ 28

టీచర్ల సమస్యపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ మార్కు బాలకృష్ణన్న, ప్రధాన కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు ఒక మెమొరాండం సమర్పించారు.

టీచర్ల సమ్మెకాలాన్ని ఏ విధంగా పరిగణించాలన్న విషయాన్ని పునః పరిశీలించి గత నూర్రెట్ 16న తుదిరిన ఒప్పందంపై సంతకాలుచేసినవారితో సంప్రతించినిర్ణయం గైకొనాలని వారు అందులో కోరారు.

ఉపాధ్యాయుల పథకం. సెలక్షన్ గ్రేడ్‌ను 1978 ఏప్రిల్ నుండి కాక 1969 ఏప్రిల్‌నుండి అమలు జరపాలని వారు కడువుర్తాన్ని కేంద్ర ఉద్యోగులస్థాయిలో వారు పెంచినినాటినుండి అమలు జరపాలని, ఆపరిపక్వతగాఉన్న సమస్యల పరిష్కారానికి తగిన యంత్రాంగాన్ని సృష్టించాలని వారు అభ్యర్థించారు.

హెడ్మాస్టర్లు, హయ్యర్ గ్రేడ్ టీచర్లు మున్నగువారికి కూడా సెలక్షన్ గ్రేడ్ వర్తింపజేయాలని మూడికినూరు కాకతీయ గ్రామీణఖజానాదారుల సంఘం ద్వారా సక్రమంగా జీతాలు చెల్లించాలని కూడా వారు కోరారు.

బాకీఉన్న లేక కొత్తగా మంజూరు చేసిన టీచర్ల పోస్టులను భర్తీచేయడంపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని వారు విజ్ఞప్తిచేశారు.

తేదీ నిర్ణయించి ఫెడరేషన్ ప్రతినిధులను చర్చలకు పిలుస్తామని ముఖ్యమంత్రి చెప్పినట్లు ఫెడరేషన్ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

అక్కినేని సాంస్కృతిక సంఘం

జనగాం, డిసెంబర్ 28

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు సాంస్కృతికసంఘ సర్వసభ్య సమావేశం జనగామలో గుండగర్తలోని సంఘ కార్యాలయంలో శ్రీ యం. యాదగిరి అధ్యక్షతన జరిగినది. సమావేశానికి అధికసంఖ్యలో సభ్యులు హాజరై ఈ సంస్థకు నూతనకార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ యం. యాదగిరి కార్యదర్శులు మహమ్మద్ అక్బరు, పి. ఆ ప్రధానకార్యదర్శి గందెవిజయకుమార్ కోశాధికారి పెద్దిపిల్లానాథం అడ్మినిస్ట్రేటర్ బొల్లేపల్లి శ్రీనివాస్ రెడ్డి మరి పదిమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

ప్రతి జిల్లాలో ప్రచార సమన్వయ సంఘాల ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

జిల్లాకలెక్టర్ అధ్యక్షతన ప్రతిజిల్లాకు ఒక ప్రచార సమన్వయ సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జిల్లా పౌరసంబంధాల అధికారి కన్వీనర్‌గాను, కేంద్ర ప్రభుత్వ క్షేత్రప్రచార అధికారి సహకన్వీనర్‌గాను వ్యవహరిస్తారు.

పశుగణాభివృద్ధిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లేక జిల్లా పశువైద్యాధికారి, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లా అటవీ శాఖ అధికారి, జిల్లాపంచాయతీ అధికారి, జిల్లా ఉపాధికల్పన అధికారి జిల్లాకుటుంబ నియంత్రణాధికారి, జిల్లా ఆరోగ్యశాఖాధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా గణాంకాధికారి, జిల్లా మహిళాసంక్షేమాధికారి, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి, సహకారశాఖాధికారి ఇందులో సభ్యులుగా, ఉంటారు అవసరాన్నిబట్టి చైర్మన్ అనుమతితో సభ్యులను కోఆప్ట్ చేసుకోవచ్చు.

జిల్లాలో ప్రచారాన్ని మూడునెలకొక సారి యీ కమిటీ కార్యక్రమాలను రూపొందిస్తుంది. నెలకొకసారిలేదా అవసరమైనప్పుడల్లా యీ కమిటీ సమావేశమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రచారవిభాగాల కార్యక్రమాలను సమన్వయంచేస్తూ ఉంటుంది.

రాష్ట్రం సమాచార మంత్రులు సిబ్బందులు అనుగుణంగా యీ కమిటీలు ఏర్పాటుచేసారు.

కమ్మవారిపాలెం దోపిడి కేసులో 13 మందికి 7 సంవత్సరాల శిక్ష

మచిలీపట్టణం, డిసెంబర్ 28 (పిటిఐ)

కమ్మవారిపాలెం దోపిడీ (నక్సలైట్) కేసులో నిందితులైన 19 మందిలోనూ పదమూగురికి ఏడు సంవత్సరాల కఠిన శిక్ష విధిస్తూ ఇక్కడి అసిస్టెంట్ సెషన్స్‌జడ్జి జి. రామచంద్ర నాయుడు ఈ నెల 24వ తేదీన తీర్పు చెప్పారు. మరి ఆరుగురు నిందితులను న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

నక్సలైట్లని భావిస్తున్న ఆ నిందితులు 1971 అక్టోబరు 4వ తేదీన నాటి బాపట్ల తాలూకాలో సహాదివిజాలా కమ్మవారిపాలెం గ్రామంలో నివసించే తలసీల కోటేశ్వరరావు అనే భూస్వామి ఇంటిపైన దాడిచేసి వేల రూపాయల విలువగల నగలూ, వెండి వస్తువులను దోపిడీ చేశారని, వేల రూపాయల విలువగల పాడిపశువులను తీసుకుపోయారనీ, ఆ భూస్వామిని హత్యచేయ యత్నించారనీ, నాటుబాంబులు విసిరి గ్రామ పంచాయతీ భవనం పెట్టె దోపిడీ సొత్తుతో పరారైనారనీ ప్రాసిక్యూషన్‌వారు ఆరోపించారు.

న్యూస్‌ప్రింట్ కొరతవల్ల 521 దిన పత్రికలు మూతపడే ప్రమాదం

ఐ. పి. ఐ. నివేదికలో వివరణ

జూరిక్, డిసెంబర్ 28 (ఎ.ఎన్.ఐ)

ఆసియా దేశాలలో ఇండియా, జపాన్‌లలో మాత్రమే పత్రికా స్వాతంత్ర్యం ఉన్నదని, నేపాలోకూడా త్వరలో పత్రికా స్వాతంత్ర్యం పునరుద్ధరింపబడే అవకాశాలు కానవస్తున్నాయని అంతర్జాతీయ పత్రికా వివరాల సంస్థ (ఇంటర్నేషనల్ ప్రెస్ ఇనిస్టిట్యూట్ — ఐ. పి. ఐ) వార్షిక నివేదికలో పేర్కొన్నారు.

నేపాలో సాంస్కృతిక విప్లవం తరువాత విదేశీవిధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అక్కడి పత్రికలు మారుతున్నాయని ఐ. పి. ఐ. డైరెక్టర్ ఎర్నెస్ట్ మేయర్ పేర్కొన్నారు.

భారతదేశంలో తీవ్రమైన న్యూస్‌ప్రింట్ కొరతవల్ల పత్రికలు చాలా ప్రమాదకరపరిస్థితిని ఎదుర్కొంటున్నాయని తక్షణచర్యలు గైకొనకపోతే దేశంలో 521 దినపత్రికలు మూతపడే ప్రమాదం ఏర్పడినదని కూడా ఆ నివేదికలో పేర్కొన్నారు.

జపాన్‌లో పత్రికలు నిర్భయంగాను, స్వేచ్ఛగాను పనిచేస్తున్నాయని, అయితే ప్రెస్ క్లబ్‌లో విదేశీ జర్నలిస్టుల ప్రవేశానికి కొరవడిన ఉండటంవల్ల వారికి తగు సహకారం అందడంలేదని మేయర్ అన్నారు.

సింగపూర్, శ్రీలంక, దక్షిణ కొరియా, దక్షిణ వియత్నామ్ పాకిస్తాన్, బంగ్లాదేశ్ ఇండోనేషియా ఫిలిప్పీన్స్ దేశాలలో పత్రికల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నదని జర్నలిస్టులు భద్రతలేదని ఆ నివేదికలో వివరించారు.

నిజామాబాద్ జిల్లాలో బుధవారం నాడు ముఖ్యమంత్రి పర్యటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28

ముఖ్యమంత్రి శ్రీ జి. వెంగళరావు బుధవారంనాడు నిజామాబాద్ జిల్లాలోపర్యటిస్తారు. విద్యుచ్ఛక్తిశాఖామంత్రి శ్రీ జి. రామారావు ఈ పర్యటనలో ఆయన వెంట ఉంటారు.

[illegible] బుధవారంనాడు ఉదయం హైదరాబాద్‌నుండి బయల్దేరి యెల్లారెడ్డికి వెళ్ళి అక్కడ నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేస్తారు.

ఆ తరువాత ఆయన అక్కడ నిజామ్ సాగర్‌వెళ్ళి ప్రాజెక్టు జలాశయాన్ని స్వయంగాతనిఖీ చేస్తారు. రిజర్వాయర్‌లో నీటి పరిమాణాన్ని పెంచడానికి గైకొనవలసిన చర్యలను ముఖ్యంగా గేట్ల ఎత్తు పెంచడం, పూడిక తీయించడం మొదలగు చర్యల సాధక బాధకాలను గురించి స్థానిక అధికార అనధికార పముఖులతో చర్చిస్తారు. ప్రాజెక్టు ఎగువన సింగూరు జలాశయం నిర్మాణం గురించి కూడా ఇంజనీర్లతో చర్చిస్తారు. ఆ తరువాత అక్కడనుండి బయలుదేరి వర్నీకి, బోధన్‌కు వెళ్ళి సభలలో ప్రసంగిస్తారు.

సాయంత్రం నిజామాబాద్‌లో జిలా పరిషత్ సమావేశంలోనూ వివిధ సభలలోనూ ప్రసంగించి అదేరోజు రాత్రి హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

ఎల్లారెడ్డిలో ముఖ్యమంత్రికి స్వాగతమివ్వడానికై పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీదేవాలాగౌడ్ ఆధ్వర్యాన పెద్ద ఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయి.

ఎల్లారెడ్డిలో వాలంటరీవర్క్స్ ప్రాధాన్యతోత్సవం చేయడానికి అంగీకరించి ముఖ్యమంత్రి అక్కడికి రావడం ఎల్లారెడ్డి ప్రజలపట్ల ఆయనకుగల ప్రేమను సూచిస్తున్నదని శ్రీ బాలాగౌడ్ అన్నారు. ఎల్లారెడ్డి ప్రజలుకూడా దీనికి తగినట్టు అధికసంఖ్యలోవచ్చి ముఖ్యమంత్రికి స్వాగతమివ్వాలని శ్రీ బాలాగౌడ్ విజ్ఞప్తి చేసారు

హౌరా ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరణ

హైదరాబాద్ డిసెంబర్ 28

ప్రస్తుతం హైదరాబాద్—వాల్టేరు మధ్య మాత్రమే నడుస్తున్న హైదరాబాద్ హౌరా ఎక్స్‌ప్రెస్ క్రిస్మస్‌నాడు నేటినుండి పునరుద్ధరించారు.

హూరీప్యాసింజర్ క్రిస్మస్‌కూడా నేటి నుండి హూరీవరకు నడుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

యోగశాస్త్రంపై పరిశోధనల ఆవశ్యకత

తమిళనాడు గవర్నర్ కె. కె. షా వివరణ

మద్రాస్, డిసెంబర్ 28 (పి. టి. ఐ)

యోగ విద్య ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన అమూల్యమయిన కానుక అని, దానిని సరిగా అవగాహనచేసుకొని ఆచరణలో పెట్టితే ప్రపంచాన్ని అరాచకస్థితి నుండికాపాడగలరని తమిళనాడుగవర్నర్ కె.కె.షా నేడు ఇక్కడ పేర్కొన్నారు.

థియోసాఫికల్ సొసైటి 98వ అంతర్జాతీయ సదస్సులో ప్రీసెంట్ స్మారకోపన్యాసాన్ని ఇస్తూ వివరించారు. అనిబిసెంట్ ఈ సొసైటికి 25 సంవత్సరాల పర్యంతం అధ్యక్షులుగా ఉన్నారు.

యోగశాస్త్రం భారతదేశంలో అతి ప్రాచీనము ప్రధానమయిన శాస్త్రమని, పూర్వకాలంలో అన్ని రంగాలలో సుయోజ్ఞవల్క్య, భరద్వాజ, వాల్మీకి, దన్వంతరి, భరతా, ద్రోణాచార్య, నకుల మొదలగు యోగవుంగవులు విజయాలు సాధించారని, యోగశాస్త్రం సృజనాత్మకమయిన ఉత్సాహాన్ని స్ఫూర్తినిఇస్తుందని తమిళనాడు గవర్నర్ సూచించారు.

యోగశాస్త్రం అన్నిశాస్త్రాలకు మూలమైనదని, మద్రాసులోని వాడీశ్వరుడు చికిత్సాసంస్థలో యోగశాస్త్రంపై పరిశోధనలు జరుగాలని తాను అభిలషిస్తున్నామని షా అన్నారు.

ఆధునిక విజ్ఞానశాస్త్రం కిల్ఖ అన్నాటు శాస్త్రీయమైన పారిభాషిక కందని నిరూపించినదని అపోలో, స్పుత్నిక్ వంటిరోదసి నౌకలు భూమిపై మాట్లాడేదానిని చంద్రగ్రహంనుండి వినవచ్చని చంద్రగ్రహంపై మాట్లాడేదానిని భూమిపైవినవచ్చని స్పష్టంకాలేదని, శబ్దం నశింపలేనిదని విశ్వాంతరాలకు ఇతర గోళాలకు వ్యాపించే శక్తి దానికి కలదని సిద్ధాంతికంగా గ్రహించామని ఒకవ్యక్తి మరోవ్యక్తిని నశింపచేయలేదని షా అన్నారు. నాదబ్రహ్మశాశ్వతమైనదని నశింపలేనిదని గ్రహించినప్పుడు భగవంతుడున్నాడని, ఆయనకుమనస్సార్థనలు వినవస్తాయని భావించినప్పుడు ఆత్మపరమాత్మ జ్ఞానానికి సన్నిహితం కాగలమని తమిళనాడు గవర్నర్ అభిప్రాయపడినారు

డిసౌజాతోపాటు కొందరు అధికారులు, జర్నలిస్టుల నిర్బంధం

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

అధికార రహస్యాల చట్టం కింద అరెస్టు చేసిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఉపప్రధానాధికారి శ్రీ వి. ఎఫ్. డిసౌజాపై కేసు సందర్భంలో కొందరు ప్రముఖ్యాధికారులను ఇద్దరు భారతీయ జర్నలిస్టులను కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

కొన్ని విదేశాలకు కీలకమైన రహస్యసమాచారాన్ని అందజేసారనే అరోపణపై గత ఆదివారంనాడు ఆయనను అరెస్టు చేసారు.

డిసౌజాను, యీ జర్నలిస్టులు అధికారులకు గూఢచారి మధ్యతో సంబంధాలు ఉండే అవకాశాలు లేకపోలేదని పోలీసు వర్గాల వారన్నారు.

యు.పి.లో చలిగాడ్పుల వల్ల 17 మంది మృతి

బరేలీ, డిసెంబర్ 28 (పి టి ఐ)

గత రెండురోజులనుండి వీస్తున్న తీవ్ర చలిగాడ్పులవల్ల ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రాంతంలో మరణించినవారిసంఖ్య కనీసం 17వరకైనా ఉంటుందని భావిస్తున్నారు.

వీరిలో ఎక్కువమంది వృద్ధులు, బాలురు ఉన్నారు.

వ్యవసాయ విశ్వ విద్యాలయ చట్ట సవరణ బిల్లుఆమోదానికై విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 28

వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టసవరణ బిల్లు వచ్చే శాసనసభా సమావేశాల్లో ఆమోదింపబడడానికి తక్షణ చర్యలు గైకొనాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ సిబ్బంది కార్యాచరణ సంఘం ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డికి విజ్ఞప్తి చేసింది.

కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ దశరథరావు నాయకత్వంలోని ప్రతినిధి వర్గం ఒకటి ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డిని, అర్థికమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డినిఇటీవలకలసివిడివిడిగావిజ్ఞాపన పత్రాలు సమర్పించింది.

ప్రభుత్వ ఉత్తర్వుల అమలులో మరింత జాప్యం జరుగకుండా ఉండడానికిగాను వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సరిపోయే నిధుల విడుదలకు అవసరమైన చర్యలు గైకొనాలని ఈ ప్రతినిధివర్గం ఆర్థిక మంత్రిని అభ్యర్థించింది

ఈనెల 29వ తేదీన ఈ ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును కలసి ఈ మేరకు ఒక విజ్ఞాపనపత్రం అందజేసింది.

జనవాక్యం

పన్నుల బకాయిలు

ఆర్యా!

పన్నుల వసూలుకోసం వచ్చిన అధికారులు రైతుల ఎద్దులను పిడుగు వృత్తి మోటార్లను జప్తుచేసి తీసుకొని వెడుతున్నందున వ్యవసాయానికి ఇబ్బంది కలుగుతున్నది. పంటలు దెబ్బతిన్నాయ

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయము
శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం
వేములవాడ

ఆర్. సి. నెం. ఇ.295, 646/73 తేది: 18.12.1973

టెండరు ప్రకటన

తిరుగు తెర్చిన పనులకు రిజిస్టరు గల కంటాక్టర్ల నుండి విడిస్టిల్లు టెండర్లు నిర్ణీత ఫారంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం, వేములవాడ, కరీంనగర్ జిల్లా వారికి 20-1-1974 వ తేది సాయంత్రం 4.00 గంటల వరకు స్వీకరింపబడును.

టెండర్ల వెంట రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు లేదా పి డబ్ల్యు డి. లేదా పంచాయత్ శాఖ శాలలో నిర్వహించిన పనుల ప్రువపర్చబడిన జాబితాను జతపర్చి పంపాలి

టెండర్లు 20-1-1974 వ తేది సాయంత్రం 4.30 గంటలకు టెండరు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు లేదా వారి డిప్యూటీచే తెరువబడును.

అభిలాష గల టెండరుదారు దరఖాస్తును పంపి టెండరు షెడ్యూళ్ళ జరీదును తెల్లించినపిదప వారికి టెండరు డాక్యుమెంట్లు 12-1-1974వ తేది నుండి 18-1-1974 తేది వరకు టెండరు డాక్యుమెంట్లు ఇవ్వబడును.

ప్రతి టెండరు వెంట పనులకుదురుగా తెల్పిన దరావతు పైకాన్సి శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం, ట్రెజరీ, వేములవాడలో 'వర్క్స్ డిపాజిట్స్' హెడ్‌కు తెల్లించి సదరు రసీదును జతపర్చాలి

క్రమ సం.	పని పేరు	ఎగ్జిస్టింగ్ స్టేటస్	కాంట్రాక్టు నెం.	టెండర్ షెడ్యూళ్ల జరీదు	డిపాజిట్ తప్పనిసరిగా దరావతు రూపంలో	పనులు చేయవలసిన గడువు
1.	వేములవాడ బాలర స్థలంలో యాత్రిక ధర్మశాలలను (2నం.) నిర్మించుట	ఇ.2	1,10,555/-	25/-	2,764/-	6 నెలలు
2.	వేములవాడ పార్వతీ పురం స్థలంలో కాటేజీలను (గ్రూప్ నెం.8) నిర్మించుట బ్లాక్ నెం. 06, 07, 08	ఇ.2	69,577/-	25/-	2,240/-	6 నెలలు

కె. రంగయ్య
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం, వేములవాడ

పారిశ్రామిక పథకాల అమలులో బ్యాంకుల సహాయ నిరాకరణ

వరంగల్ గిల్డ్ ఫిర్యాదు

వరంగల్, డిసెంబర్ 28

పారిశ్రామికవాడ అధికారులు ఆమోదించిన పథకాలకుకూడా రుణాలు ఇవ్వకుండా బ్యాంకు అధికారులు వేధిస్తున్నారని వరంగల్ పారిశ్రామికవాడ కాస్టమన్ గిల్డు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసింది.

బ్యాంకులు పూర్తిగా సహాయ నిరాకరణ చేస్తున్నాయనీ గిల్డు అధ్యక్షుడు శ్రీ పి రాజశేఖరయ్య ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో వివరించారు.

30 న నగరంలోని పబ్లిక్ గ్రంథాలయాల సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 28

ఆంధ్ర పబ్లిక్ లైబ్రరీ సంఘం ఆంధ్ర పబ్లిక్ లైబ్రరీ ఫెడరేషన్ ఈ నెల 30 వ తేదీన ఉదయం 10 గంటలకు నిజాం కళాశాలలోని సాలార్‌జంగ్ హాలులో జంటనగరాల పబ్లిక్ లైబ్రరీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నది.

ఈ సమావేశాన్ని గ్రంథాలయాల శాఖ మంత్రి డాక్టర్ సి హెచ్. దేవానందరావు ప్రారంభిస్తారు. ఎల్. ఎస్. గుప్త ఐ. ఎ. ఎస్ (రిటైర్డ్) సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ప్రధాన అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఎన్. నరోత్తమరెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొంటారు హైదరాబాద్‌నగర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు భోజ రెడ్డి సావనీర్‌ను ఆవిష్కరిస్తారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి దేవులపల్లి రామానుజరావు పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తారు.

వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అమలుకై ప్రత్యేక విభాగం ఏర్పాటు

ముఖ్యమంత్రి వెంగళరావు ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 28

వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక సదుపాయాలను, వివిధ రిజర్వేషన్లను అమలు జరిపడానికిగాను ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు

గత 25వ తేదీన వివిధ వెనుకబడిన తరగతుల సంస్థల పక్షాన తమకు జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు

రిజర్వేషన్ రూపాయల పెట్టుబడితో ఏర్పాటైన వెనుకబడిన తరగతుల పెట్టుబడుల సంస్థ వచ్చే ఏప్రిల్ నెల నుండి పని చేసేటట్టు ప్రయత్నిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్ర పరిస్థితులు మళ్ళీ కుదట పడేటట్టు చేసి, అభివృద్ధి పథంలో రాష్ట్రం పురోగమించేటట్టు చేయడం తమ ప్రధమ కర్తవ్యమని శ్రీ వెంగళరావు అన్నారు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిధానాలను సుశిక్షితుడైన కాంగ్రెస్ సైనికుడుగా తాము అమలు పరుస్తామని ఆయన చెప్పారు.

సభకు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ అధ్యక్షత వహిస్తూ వెనుకబడిన తరగతులకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన రక్షణలు అమలు కావడంలేదన్నారు.

సన్మాన సంఘం అధ్యక్షుడు శ్రీ బిరేని లింగయ్య ముఖ్యమంత్రికి ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పిస్తూ, రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి కృషి చేయడం కోసం ఒక ప్రత్యేక శాఖను ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ఉద్యోగాలకు రిక్రూట్‌మెంట్ విషయం లోనూ, విద్యా సంస్థలలో ప్రవేశాల విషయంలో రిజర్వేషన్లను పాటించడంలేదని అయిన పేర్కొన్నారు.

టీచర్లకు వేతనాల బకాయిలు వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబర్ 28

ఆంధ్ర పాంతంలోని 12 జిల్లాలలో ప్రజాపాఠశాల, ప్రజాపాఠశేతర, నిరుద్యోగ సిబ్బందిలర పథకాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎయిడెడ్, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న హిందీ పండితులు 20 నెలలుగా వేతనాలు లేక పస్తులతో బాధపడుతున్నారని ఆంధ్ర పదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీహర్షులాలకృష్ణమ్మ ప్రధాన కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య (ఎం.ఎల్ సి) ఆందోళనవ్యక్తం చేసారు

ఎయిడెడ్ పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు దశలవారీగా పెరిగిన కరువుభత్యం, 1972డిసెంబరునెల వేతనం పైతం ఇంతవరకు అందలేదని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

ఐదు లక్షల మందికి ఉపాధికల్పన లక్ష్యంతో ఇటీవల నియమించిన ఉపాధ్యాయులకు 5 నెలల నుండి జీతాలు లేవనివారు అన్నారు.

రెండునుండి పది నెలల వరకు వేతనాల బకాయిలు పొందవలసిఉన్న మునిసిపల్ ఉపాధ్యాయులకుకూడా మొత్తాలను వెంటనే చెల్లించేందుకు ఉత్తర్వులు జారీ చేసామని అధికారులు చెపుతున్నా, ఇంతవరకు వారికి ఏమీఅందలేదని శ్రీ బాలకృష్ణమ్మ శ్రీరామకృష్ణయ్య తమ ప్రకటనలో తెలిపారు.

నిరుద్యోగ నిర్మూలన పథకంక్రింద నియమితులైన టీచర్లకు వెంటనే బకాయిలు చెల్లింపునకు ఎయిడెడ్ టీచర్లకు 1973 ఏప్రిల్‌నుండి కరవుభత్యం చెల్లింపునకు ఉత్తర్వులు జారీచేసి రెండు నెలలైనా వారికి [illegible] జరగడం శోచనీయం అన్నారు అన్నారు.

ఈ ఉపాధ్యాయులకు వేతనాలు సక్రమంగా అందడానికి వెంటనే చర్యలు గైకొనాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ఆర్థికేతర రంగాలలో అడ్డంకులవల్ల సోషలిజానికి విఘాతం

వి. కె. ఆర్. వి. రావు అభిభాషణ

తిరువనంతపురం, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

ఆర్థికేతర రంగాలలో సోషలిజానికి గల [illegible] కన్నా సోషలిస్టు దళకు మారకుండా విచ్ఛిన్నం చేస్తున్నాయని సామాజిక, ఆర్థిక ప్రగతి సంస్థ డైరెక్టర్ డాక్టర్ వి.కె.ఆర్.వి రావు నిన్న ఇక్కడ అన్నారు.

ఈ అడ్డంకులను నిర్మూలించడంద్వారా మాత్రమే సోషలిస్టు దళను సాధించడం, అమలు జరపడం, వాటితోపాటు భారత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచడం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

భారత ఆర్థిక మహనీయతను ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

గుత్త సంస్థలచేతిలోఉన్న ప్రైవేటు ఆర్థిక ఆధిపత్యంపై సోషలిస్టు వ్యవస్థకు అనుగుణంగా మార్పు జరిగే కాలంలో ఆరంభదశలో ఆంక్షలు విధించి క్రమంగా నిర్మూలించాలని శ్రీ రావు అన్నారు. సోషలిస్టు వ్యవస్థలో ఇటువంటి ఆధిపత్యానికి తావుండరాదని ఆయన అన్నారు. అయితే కొరతల సమస్యను పరిష్కరించడానికి ఆరంభదశలో ప్రైవేటు రంగంతో కొంత రాజీకూడా అవసరమని ఆయన చెప్పారు. అయితే ఈ రాజీ అనేది గుత్త సంస్థల రాజకీయ పలుకుబడి పెరగకుండా ఉండే పక్షంలోనే ఆమోద యోగ్యం అవుతుందని ఆయన చెప్పారు.

ఉత్పత్తి అవసరాలకై పరపతి సౌకర్యాలమీద ఆంక్షల రద్దుకు విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

పరపతి సౌర్యాలపై రిజర్వుబ్యాంకు హఠాత్తుగా ఆంక్షలను విధించడంవల్ల వాణిజ్యంమీద పరిశ్రమలమీద విపరీత ప్రభావం పడుతున్నదని కేంద్ర ఆర్థిక మంత్రికి, రాష్ట్రముఖ్య మంత్రికి ఆర్థిక మంత్రికి వ్రాసిన లేఖలో ఆంధ్ర పదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల ఫెడరేషన్ ఉపాధ్యాక్షులు ఆర్. డి. షా తెలియ జేశారు.

ఈ ఆంక్షల కారణంగా బ్యాంకులు ఇటీవల ఇచ్చిన అడ్వాన్సులను తిరిగి చెల్లించాలని కోరడంతో పారిశ్రామిక వేత్తలకు తీవ్ర సమస్యలు ఎదురయ్యాయని బ్యాంకుల నుండి అప్పులు తెచ్చుకొని ఉత్పత్తి కార్యక్రమాలను వాణిజ్య కార్యకలాపాలను నిర్వహించే వారికి ఈ ఆంక్షలు తీవ్ర నష్టాలకు ఇబ్బందులను కలిగిస్తున్నాయని ఆయన తమలేఖలో తెలియ జేశారు.

శ్రీ షా ఈ ఆంక్షలను రద్దుచేయాలని కోరారు. ఈ ఆంక్షలవల్ల ధరలు పెరుగవని లేక పెరుగుదలతగగలదని తలంచడం సరికాదని గత రెండువారాల ధరలు పరిస్థితివల్ల ద్యోతకం అవుతున్నదని ఆయన అభిప్రాయం పడినారు గత నవంబర్ నెలలో పలే పరిపతి సౌకర్యాలను పునరుద్ధరించాలని శ్రీ షా అభ్యర్థించారు

కొత్త పంటరాకతో సాధారణంగా బియ్యం ధరలు గమనార్హంగా తగవలసి ఉండెనని ఈ తరవ పరపతి సౌర్యాలపై ఆంక్షలు విధించినా బియ్యం ధరలు తగ్గలేదని ఉత్పత్తి కార్యక్రమాలు దెబ్బతినకుండా ఉండటానికై పరపతి సౌకర్యాలపై ఆంక్షలను సడలించాలని ఆయన కోరారు.

కర్నూలులోని ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లో పని ప్రారంభం

కర్నూలు, డిసెంబర్ 28 (పి.టి.ఐ)

ఇక్కడి ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ నిన్నటి ఉదయంనుండితిరిగిపనిచేస్తున్నది. గత శుక్రవారం ఈ ప్రెస్‌లో పనిచేసే సిబ్బందిలోని రెండు వర్గాలు ఘర్షణపడటం మూలంగా ఒకరు చనిపోవడం ఇద్దరు గాయపడటం జరిగినది. స్థూలంగా చర్యగా ఈ ప్రెస్ పరిసర ప్రాంతాలలో నలుగురికిమించి కలసి తిరగరాదని సమావేశం కారాదని పోలీసులు 144సెక్షన్‌ను అనుసరించి నిషేధాజ్ఞలు ప్రవేశపెట్టారు.

ప్రెస్‌సవ్యంగా పనిచేయడానికి సిబ్బంది పూర్తి సహకారాన్ని ఇస్తారని సిబ్బంది సంఘం అధ్యక్షులు తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలియచేశారు.

ద్రాక్ష పండించే వారికి సువర్ణావకాశం!

మా ఫారంలో ప్రత్యేకంగా నిపుణులైన వారి పర్యవేక్షణలో పండించబడిన అన్ని రకాల ద్రాక్ష పన్నీరి (మొక్కలు) థామ్సన్ సీడ్‌లెస్, (మద్రాస్ కిసిమిస్), అనాబిషాహి, హైదరాబాదీ కాలిషాహెబి, సెలక్షన్-7, గులాబి వగైరాలు రెడీ సాకులలో లభ్యమగును. వివరాలకు మెస్సర్స్ దత్రాత్రేయఫారం, ఉరులికాంచన్, హవేలి తాలుకా, పూనాజిల్లా (ఫోన్ : 82)కు వ్రాయండి. లేదా వ్రాయండి.

(Hind)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీశాఖ
ప్రభుత్వవ్యాపార విభాగము
RC No: 8393/73-STC(U)

నోటీసు

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియచేయునది ఏమనగా ప్రభుత్వముచే రాబోవు 1974 సం॥ పు బీడీ ఆకుల సీజనులో కొనబోవు లేక పోగుచేయబోవు బీడీ ఆకులను కొనుగోలు చేయుటకుగాను టెండరు కోరబడుతూ, టెండరు నోటీసు జారీ చేయబడినది. టెండరు నోటీసులను కన్సర్వేటరు ఆఫ్ పారెస్ట్స్, సేల్ బిడింగ్ సర్కిల్, హైదరాబాద్-500004 మరియు ఆదిలాబాద్, హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కన్సర్వేటరు గార్ల వద్ద నుండిగాని, లేక ఈ వ్యాపార శాఖ బడ్జీకరణ అమలులోఉన్న 22 డివిజనులలో ఏ డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు గారి వద్దనుండి గాని పొందవచ్చును.

సర్కిల్ కార్యాలయాల్లో మరియు డివిజనల్ కార్యాలయాల్లో టెండర్లు 19-1-1974 సాయంత్రము 5 గం॥ల వరకు స్వీకరించబడును. కన్సర్వేటర్ ఆఫ్ పారెస్ట్స్. సేల్ బిడింగ్ సర్కిల్ హైదరాబాద్-500004 వారి కార్యాలయములో టెండర్లు 21-1-1974సాయంత్రం 7 గం॥ల వరకు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు 22-1-1974 రోజున ఉదయము పది గంటలనుండి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్, హైదరాబాద్, హైదరాబాద్ నందు తెరువబడును.

(కె. వి. యస్. బాబు)
సేల్ బిడింగ్ సర్కిల్
హైదరాబాద్-500004 (ఆ॥ప్ర)

(DIPR&T-115/73

కర్నాటక సేట్ లాటరీ

గెలవవలసిన సొమ్ము
రు. 8,13,600
2 మొదటి బహుమతులు రు. 1,00,000
2 రెండవ బహుమతులు రు. 10,000
మీరు గెలవడానికి 7738 బహుమతులు గలవు.

కన్సోలేషన్ బహుమతులు
మొదటి ఆరు బహుమతులను గెలుపొందిన ప్రతి టిక్కెట్టు ముందు, వెనుకగల నెంబర్లకు మాత్రమే కన్సోలేషన్ బహుమతులు.

డ్రా తేదీ
14-1-74

పోర్ట్ బ్లెయిర్ ఏజెన్సీ
మైసూరు సేల్స్ ఇంటర్ప్రైజెస్ లిమిటెడ్
'38, కన్నింగ్‌హామ్ రోడ్డు.
బ్రాంచీలు: బొంబాయి, న్యూ ఢిల్లీ, మద్రాసు.

వైద్యరీత్యా నోటీసు

ఇంగ్లాండులో స్థాపించబడి, వైట్‌హౌస్, 91, వాల్కేశ్వర్ రోడ్, బొంబాయి 400 006లో నున్న మెస్సర్స్ కాస్ట్రాల్ లిమిటెడ్ వారు గత ఎన్నో ఏళ్ళుగా భారత దేశంలో ఇండస్ట్రియల్ ఆయిల్స్, గ్రీజెస్, హైడ్రాలిక్ ఫ్లూయిడ్స్, ఆటోమోటివ్ ల్యూబ్రికెంట్స్ తదితర తయారీలు ఈదిగువ ప్రదర్శింపబడిన ప్రత్యేకమైన లే అవుట్ మరియు రంగులు (తెలుపు రంగుపై ఆకుపచ్చ మరియు ఎర్ర రంగులు) గల డబ్బాలలో కాస్ట్రాల్ ట్రేడ్ మార్క్‌పై అమ్మకాలు సాగిస్తున్నారనియూ, తద్వారా వదరు ట్రేడ్ మార్క్‌పై వత్తిదీత్యా హక్కు సంపాదించారనియూ ఇందు మూలముగా నోటీసు ఇవ్వడమైనది.

కాస్ట్రాల్ ట్రేడ్ మార్క్ 1494 నంబర్ను జూన్ 29, 1942వ తేదీన ట్రేడ్ & మర్చండైజ్ మార్క్స్ ఆక్టు క్రింద సక్రమమైన రీతిలో రిజిస్టర్ కూడా చేయబడింది.

కొందరు, కాస్ట్రాల్ ఉత్పాదనలు గడించిన ప్రఖ్యాతిపై ఆక్రమిత లాభాలను ఆర్జించాలనే దురుద్దేశ్యంతో కాస్ట్రాల్ అనే భ్రాంతి కలిగించే గుర్తుతోపాటు, కాస్ట్రాల్ ఉత్పాదనలకు వాడబడుచున్న ప్రత్యేకమైన లే అవుట్, డిజైన్, గెటప్ మరియు రంగుల మార్పును కూడా అనుకరిస్తూ లూబ్రికేటింగ్ ఆయిల్స్ మరియు ఇతర ఉత్పాదనలను అమ్ముతున్నారని ఇటీవలనే కనుగొనబడింది. అంతేగాక, కొందరు డీలర్లు అవి కాస్ట్రాల్ ఉత్పాదనలు కావనీ, కేవలం వాటి అనుకరణలేనని తెలిసి కూడా నిజమైన కాస్ట్రాల్ ఉత్పాదనల పలెనే చలామణి చేయాలని వాటి అమ్మకాలను సాగిస్తున్నారనీ తెలుస్తోంది.

పైన చెప్పబడిన నేరములకు బాధ్యులైన వారిపై సివిల్ మరియు లేక క్రిమినల్ చర్యలు తీసుకోబడునని ఆ అక్రమమైన ఉత్పత్తిదారులు, డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు లేక రిటెయిలర్లందర్నీ హెచ్చరించేందుకే ఈ నోటీసు జారీ చేయడమైనది. ఎవరూ మోసపోవద్దనీ, వారు, కొనే వస్తువులకు పైన చెప్పబడిన మార్క్ మరియు ప్రత్యేకమైన లే అవుట్, రంగుల కూర్పు ఖచ్చితంగా వుండన్న విషయాన్ని నిశ్చయపరచుకొనే కొనమనీ ఇందు మూలముగా ప్రజలందరికీ హెచ్చరిక చేయడమైనది. ఈ విధమైన అతిక్రమణలూ, అక్రమమైన చలామణీలు లేక తత్సంబంధమైనవేవైనా సరే ప్రజాదృష్టికి వచ్చినచో వాటిపై ఫిర్యాదు చేయమని ప్రజలందరికి విన్నవిస్తున్నాము.

పి. ఎస్. పాయ్ & కం.
పేటెంట్ & ట్రేడ్‌మార్క్స్ ఏజెంట్స్.
16, అపోల్లో స్ట్రీట్ బొంబాయి 400 001

బొంబాయి
డిసెంబర్ 1, 1973

మీకు అత్యంత ప్రియమైనవి

అసాధారణమైన అభిరుచులుగల వారిని కూడ సంతృప్తి పరచగల సిగరెట్. బ్లెండులోను, రుచిలోను — జయించింది. విజయ్ మీది. ఎల్లప్పుడూ మీదే విజయం.



విజయ్
స్పెషల్ సిగరెట్లు
విజయ సాధనకై బ్లెండు చేయబడినవి

సాహిత్య అకాడెమీ అవార్డుల గడువు పొడిగింపు

హైదరాబాద్, డిసెంబర్ 28

1972-73 సంవత్సరానికి ఉత్తమ గ్రంథాలకు అవార్డుల నిమిత్తం పునరాలను సమర్పించే గడువును వచ్చే నెలాఖరుదాకా పొడిగించినట్టు సాహిత్య అకాడెమీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గడువు ఆ గ్రంథాల పై గ్రంథాలను సీంకరిస్తారు. (1) అరవిందుని కవిత, (2) శ్రీ సత్యోదరసాహిత్యం.

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(రామగుండం డివిజన్)
ప్రకటన

దిగువ తెల్పిన పెరిలిజరు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (రామగుండం డివిజన్) వారి కార్యాలయముల పనుల కార్య కలాపాన్నియు హైదరాబాదు, బంజారాహిల్స్ రోడ్డుమలపట్ల నిర్మింపబోవుచుండి తి.1.1974 వ తేదినుండి పాలక్షేత్రంలో పని చేయుటకు ప్రారంభమగును.

1. జనరల్ మేనేజరు మరియు వారి సెక్రటేరియట్
2. పెర్సనల్ మేనేజరు మరియు పెర్సనల్ అండ్ అడ్మిన్ డిపార్ట్‌మెంట్
3. మెటీరియల్స్ మేనేజరు మరియు మెటీరియల్స్ మేనేజ్‌మెంట్ డిపార్టుమెంటు.
4. సీనియర్ పర్సనల్ ఆఫీసరు అండ్ పర్సనల్ డిపార్ట్‌మెంట్

పై కార్యాలయములలో కరస్పాండెన్స్ కొరకు దిగువనామాలోహార్టును మా క్షయిదులు అందరూ గమనించగలరు.

ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
(రామగుండం డివిజన్)
పోస్టు:గోదావరి ఖని (పిన్: 505209)
కరీంనగర్ జిల్లా ఆం. ప.

జనరల్ మేనేజరు

పెండరు ప్రకటన

ఒక సంవత్సర కాలం భోనగిరి - మోటుకూరు మార్గంలో పాలను రవాణా చేయుటకు పెండరు

ఒక సంవత్సర కాలం పాలకేనులు, బస్ కేనులు, బస్సు బాకులు మరియు ఇతర వస్తువులు వగైరాలను రవాణా చేయుటకు భోనగిరి పాలశీతల కేంద్రంనకు నొక మోటుకూరు మార్గంలో పాలసేకరణ ప్రారంభించి ముడిపాలను తిరిగి భోనగిరి పాలశీతల కేంద్రమునకు సరవరాచేయుటకు టెండరులు కోరబడుచున్నవి.

'ఒక సంవత్సరం పాటు భోనగిరి - మోటుకూరు మార్గంలో పాల రవాణాకు టెండరు' అని పేర్కొన్నట్టి టెండర్లు జనరల్ మేనేజరు, సెంట్రల్ డైరీ, హైదరాబాదు వారికి 10.1.1974వ తేది మధ్యాహ్నం 2.00 గంటలలోగా చేరాలి. టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 2.00 గంటలకు తెరవబడును. షరతులు మరియు నిబంధనలతో టెండరు ఫారాలను అసిస్టెంట్ మిల్క్ కమీషనరు, డెరీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, హైదరాబాదు-40 వారి కార్యాలయము నుండి ప్రచురించిన తేది నుండి 9.1.74 తేది సాయంత్రం 5.00 గంటల లోపలు టెండరు డాక్యుమెంటు కొనుగోలు చేయబడును. రు. 6.15 (ఐదు రూపాయలు పదిహేను పైసలు మాత్రమే) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులోగానిలేదా నిజాతర ప్రభుత్వ ట్రెజరీలో గాని దిగువ హెడ్ ఆఫ్ ఎకౌంట్లు సక్రమంగా జమచేసి సదరు చలానాను చూపించి పొందవచ్చును.

'124 కేపిటల్ బడ్జెట్ అండ్ స్కీమ్స్ ఆఫ్ గవర్నమెంట్ ట్రేడింగ్ (డి) అదర్ మినిస్టీరియల్ స్కీమ్స్-కె.డి.డి IX - సెంట్రల్ డైరీ ప్రొక్యూర్‌మెంట్ - రిసీప్ట్స్ ఆఫ్ సేల్స్ అండ్ ట్రాన్స్‌ఫర్ (6) డిపాజిట్స్ అండ్ రిటర్నబుల్ అండ్ రిఫండబుల్ ఎకౌంట్ (బి) అదర్ డిపాజిట్స్ (సీల్ ఆఫ్ టెండరు ఫారమ్స్ ఫర్ భోనగిరి-మోటుకూరు రూట్).

టెండరు ఫారాలు ప్రతిపైకం రు.1000/- (వెయ్యి రూపాయలు మాత్రమే)లను జనరల్ మేనేజరు, సెంట్రల్ డైరీ, హైదరాబాదు-40 వారి పేరిట స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు లేదా ఏ ప్రభుత్వ ట్రెజరీలో నైనా దిగువ హెడ్ ఆఫ్ ఎకౌంటు నిల్వచేసి మరియు సదరు చలానాను టెండరు డాక్యుమెంటు పైన తగిలించి పంపిన పిదప కచేరీలోనుంచి పంపాలి.

'జి.డి.పి.టి.యు అడ్వాన్సెస్-అడ్వాన్స్ బిల్ బేరింగ్ ఇంటరెస్ట్-అదర్ డిపాజిట్స్ సివిల్-డిపాజిట్స్ రెవిన్యూ డిపాజిట్స్-ఎర్నెస్ట్‌మనీ డిపాజిట్ ఫరీ ది వర్క్స్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టు ఆఫ్ మిల్క్ జనరల్ మేనేజర్ ఆఫ్ జనరల్ మేనేజరు, సెంట్రల్ డైరీ, డెరీ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, హైదరాబాదు-40

టెండరు షెడ్యూళ్ళపైన రు 1000/- ధరావతు పైకం లేకుండా వచ్చినవి పరిశీలించబడవు.

ఏదైనా కారణం చూపకుండా ఏ టెండరు నైనా తిరస్కరించే హక్కు జనరల్ మేనేజరు, సెంట్రల్ డైరీ, హైదరాబాదు వారికి గలదు.

సం/- ఎం. పూర్ణచంద్రరావు
జనరల్ మేనేజరు

(DIPR&T-1111)

డి.ఎం.కె. నుండి నాల్గురు పుదుచ్చేరి మంత్రుల రాజీనామా

అన్నా డి.ఎం.కె. లో చేరినట్టు ప్రకటన

మద్రాసు, డిసెంబరు 29 (పి.టి.ఐ)

పుదుచ్చేరి హోమ్‌మంత్రి శ్రీ యస్. రామస్వామి, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ డి. రామచంద్రన్ ఇద్దరూ డి.ఎం.కె. నుండి రాజీనామాలిచ్చి, అన్నా డి.ఎం.కె. లో చేరారు.

అన్నా డి.ఎం.కె. నాయకులు శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ సమక్షంలో వేడి ఉదయం పత్రికా విలేకరుల గోష్ఠిలో వారు యీ విషయం ప్రకటించారు.

మంత్రి పదవులకు తమ రాజీనామాలను లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ దేవీలాల్‌కు ముఖ్యమంత్రి శ్రీ పరూక్ మరికార్‌కు పంపించామని శ్రీ రామస్వామి, శ్రీ రామచంద్రన్ పేర్కొన్నారు.

పుదుచ్చేరి అసెంబ్లీలో డి.ఎం.కె. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు అదే పత్రికా గోష్ఠిలో శ్రీ ఎమ్. తంగవేలు ప్రకటించారు. అన్నా డి.ఎమ్.కె.లో కలుస్తున్నట్టు ఆయన కూడా ప్రకటించారు

ఇద్దరు మంత్రులు, శాసన సభ్యుని రాజీనామాతో 30 మంది సభ్యులు కల అసెంబ్లీలో డి.ఎమ్.కె. బలం 18 కు తగ్గినది.

మరి కొందరు శాసనసభ్యులు కూడా డి.ఎమ్.కె. నుండి రాజీనామా చేయగలరని తాము విశ్వసిస్తున్నట్టు శ్రీ రామస్వామి అన్నారు.

శ్రీ ఎమ్.జి. రామచంద్రన్ సమక్షంలో ఇద్దరు మంత్రులు చదివిన సంయుక్త ప్రకటనలో డి ఎమ్ కె. నాయకత్వాన్ని విమర్శించారు. స్వర్గీయ అన్నాదురై చూపిన బాటనుండి డి.ఎమ్.కె నాయకత్వం దూరమైనదనీ డి.ఎమ్.కె.అధ్యక్షుడు శ్రీ కరుణానిధి నీతాయితీ, క్రమశిక్షణ, న్యాయవర్తనమనే ఆదర్శాలకు స్వస్తిచెప్పి, పార్టీ సర్వనాశనానికి దారితీస్తున్నారనీ వారు ఆరోపించారు.

శ్రీ కరుణానిధి మంత్రి విశదీకరణల కోసం తాము చేసిన యత్నాలు విఫలమైనాయనీ, శ్రీయుతులు కరుణానిధి, మరికార్ అనుసరిస్తున్న వైఖరి పార్టీలో కొనసాగుటానికి అవకాశమివ్వకపోవడమనీ, మరికార్ "అవకాశవాద, స్వార్థ వైఖరిని" తాము బయటపెట్టగా ఆయనను బాధపడానికే శ్రీ కరుణానిధి యత్నించారని కూడా ఆ మంత్రులు ఆరోపించారు.

మందుముల రామచంద్రరావుకు శ్రద్ధాంజలి

హైదరాబాద్, డిసెంబర్ 28

విద్యాభి స్వాతంత్ర్యయోధుడు హైదరాబాద్ సేట్ కాంగ్రెస్ స్థాపకులలో ఒకరగు మందుముల రామచంద్రరావు మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ మొన్న కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో జరిగిన సమావేశంలో తీర్మానించారు.

ఈ సంతాప సమావేశానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారాన్ న్యాయమూర్తి జస్టిస్ గోపాలరావు ఎక్బోటె అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. పాయగీవారి డాక్టర్ రాజీబహదూర్ గౌడ్ ఉమ్మెతల కేశవరావు రామచంద్రరావు గుణగణాలను వివరించుతూ పసంగించారు. అయనకు శ్రద్ధాంజలి ఘటించారు.

కృష్ణాజలాల ట్రిబ్యునల్ తీర్పు - కర్ణాటక మంత్రివర్గ పరిశీలన

బెంగుళూరు, డిసెంబర్ 28 (పిటిఐ)

కృష్ణాజలాల ట్రిబ్యునల్ తీర్పును పరిశీలించింది.

న్యాయశాఖ, ఇరిగేషన్‌శాఖలకు గంగా పరిశీలన జరిపిన తర్వాత మరోసారి మంత్రివర్గ సమావేశంలో ఈ సమస్యను గురించి చర్చిస్తారు.

సినిమా డైరీ

సీత	—	జసంత్
సీత	—	వి శాంతి
సీత	—	తిగల్
అభిమానవంతులు	—	సంగం
అభిమానవంతులు	—	మినర్వా
గంగ మంగ	—	శాంతి
గంగ మంగ	—	రాజేశ్వర్
మీనా	—	దీపక్
మీనా	—	మీరా
మీనా	—	అలంకార్
ఎర్రకోట వీరుడు	—	అంజలి
గుండమ్మ కథ	—	పద్మా
మాయదారి మరిగాడు	—	సుదర్శన్
అందాల రాముడు	—	సాగర్
డాక్టర్ బాబు	—	వెంకటేశ్
బాబీ	—	దిలాద
బాబీ	—	అజంతా
ఉక్కు కెరటసిపాయ్	—	రామకృష్ణ 70
నమక్ హరామ్	—	రామకృష్ణ 70
నమక్ హరామ్	—	ఆషా
అలం అరా	—	లత
అలం అరా	—	కల్పన
అలం అరా	—	కమల్
హీరా	—	నవరంగ్
హీరా	—	ప్యారడైజ్
హీరా	—	సుధా
నమక్ హరామ్	—	పాపు
నమక్ హరామ్	—	స్కైలైన్
నమక్ హరామ్	—	సంగీత
దర్శా	—	లాయల్
దర్శా	—	పూజా
దర్శా	—	కృష్ణ
అనార్కలి అరా	—	ప్యాలెస్
ఉలారిదాలా	—	వి శాంతి
బాత్ మియాన్	—	ఆ ముద
బాత్ మియాన్	—	మనోహర్
మధుమతి	—	ఆలోక్
దేవుడు చేసిన మనుషులు	—	అమర
ఎ కెన్ అప్ మర్డర్	—	వసంత
షుగర్ కోల్	—	రాహత్
గోల్డెన్ గాడెస్ ఆఫ్ రిడెంప్షన్	—	జవోలి
రెడ్‌మండ్ వర్ సేక్‌ఫాస్ట్	—	లిబర్టీ
ఇంపీరియల్ వీనస్	—	దీపమ్ బ్యాండ్

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastri.

ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల మధ్య సర్దుబాట్లు

కటక్, డిసెంబర్ 28 (పి టి ఐ)

ఒరిస్సా అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో పరస్పర పార్టీని ఓడించడం కోసం కొన్ని సీట్ల విషయంలో కాంగ్రెస్‌తో సర్దుబాట్లు చేసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర శాఖ సంకల్పించింది

నిన్న ముగిసిన రాష్ట్ర సమితి సమావేశాలలో ఈ నిర్ణయం తీసుకున్నారు

నిజామాబాద్ సాంకేతిక విద్యార్థి సంఘం

నిజామాబాదు, డిసెంబరు 28

నిజామాబాదు గవర్నమెంటు సాంకేతిక కళాశాల, విద్యార్థి సంఘం ఎన్నికలు జరిగి ఈ క్రిందివారు ఎన్నుకోబడినారు.

అధ్యక్షులు: శ్రీ సయ్యద్ అజహర్ హుస్సేన్ ఉపాధ్యక్షులు: మహమ్మద్ రఫీ అహమదు కార్యదర్శి: సలీముద్దీన్ సాంస్కృతిక కార్యదర్శి: ఎం.ఎ బాసిత్ క్రీడా కార్యదర్శి: జె జేమిస్ ఆర్ జాకబ్ కోశాధ్యక్షులు: ఎం. ఎ. హమీద్

శ్రీ ఎ. రాంబాబు విద్యార్థి సంఘం సంపాదకులుగా నియమించబడినారు.

స్వాస్థ్యనిర్వహణపరు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లు

స్వయం పాలనాధికారాలతో ఏర్పాటు చేయాలని సెకండరీ ఉపాధ్యాయుల జాతీయసమాఖ్య విజ్ఞప్తి

హిసారు, డిసెంబర్ 28 (పిటిఐ)

సెకండరీ స్థాయివరకు విద్యాసంస్థలను నిర్వహించడానికి ప్రతి రాష్ట్రంలోస్వయం పాలనాధికారాలతో కూడిన కార్పొరేషన్లను నియమించాలని అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల జాతీయ సమాఖ్య కోరినది.

కార్పొరేషనలో 80 శాతం స్థానాలను ఉపాధ్యాయులు ఎన్నుకునే ప్రతినిధులకు వత్యకించాలని సమాఖ్య జాతీయ సమావేశం ముగింపులో ఆమోదించిన తీర్మానంలో తెప్పారు.

విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి అధికార పరిధిలోకి కాక రాజ్యాంగాన్ని సవరించాలనీ దేశంఅంతటా సెకండరీ ఉపాధ్యాయులకు ఒకే మోస్తరు వేతనాల స్కేళ్ళను నిర్ణయించాలని సమావేశం మరో తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

సమాఖ్య అధ్యక్షులుగా శ్రీ మహేశ్వర్ పాండే, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బి. పి. రాయ్ తిరిగి ఎన్నికయ్యారు.

రవీంద్ర బాలానంద సంఘం

హైదరాబాద్, డిసెంబర్ 28

దిల్‌సుఖ్‌నగర్‌లోని రవీంద్ర బాలానంద సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ సంఘానికి అధ్యక్షులుగా శ్రీమతి వి. రత్నాకరణ్ రెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ ఎమ్. వి. చంపతిరావు శ్రీమతి పి. కమల ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎమ్. సుబ్బారావు ఎన్నికైనారు.

అఖండ ఖ్యాతినార్జించిన
శాస్త్రీయ జ్యోతిష్యము
హస్తసాముద్రికము

శ్రీ రాజరాజేశ్వరి ఉపాసకులు జ్యోతిష విద్యాభాస్కర, తాంత్రిక శిరోమణి బహు శాస్త్ర పండిత బి.యస్ ప్రకాశానందనాథ్‌గారు హైదరాబాద్ 16 వచ్చియున్నారు సంప్రదించండి.

న్యూ తాజ్‌మహల్ లాడ్జింగ్
రూమ్ నెం. 12 కోఠిదగర

ఉదయం 8 గం నుండి 1 గం.వరకు మధ్యాహ్నం 2 గం.నుండి 8 గం. వరకు

ANCHOR
NOW INTRODUCES
SWITCHGEAR
World challenge quality

దొంగరవాణా చేస్తున్న సరకుల స్వాధీనం

హైదరాబాద్, డిసెంబర్ 28

విజిలెన్సు శాఖకు చెందిన ఉద్యోగులు గత 21వ తేదీన కొత్తకరవేదువద్ద వారి ఒకటి 78 బస్తాల వడు, 19 బస్తాల బియ్యాన్ని కర్ణాటక రాష్ట్రానికి దొంగ దాటుగా రవాణా చేసుండగా దానిని పట్టుకొన్నారు. వారు 50,000 రూపాయలు జరిమానా చెల్లించగా వారికి 8400 రూపాయలు విలువగల ఆహార ధాన్యాలను అప్పచేశారు. వారిద్దరిపరు సిద్దిపేట, ఆహార ధాన్యాల యజమాని పోతుల రామాంజనేయులను అరెస్టుచేసి, వారిపైన హైదరాబాదు పోలీసు స్టేషనువద కేసును నమోదుచేశారు.

22వ తేదీన నల్లొండజిల్లాలోని మాడ్గుల 130 సంచుల సబ్సిడీ ఎరువులను దొంగ విజిలెన్సు అధికారులు అయినవని పట్టుకొని నల్లొండ పోలీసు స్టేషనులో ఆయనపై ఒక కేసును నమోదుచేశారు.

అదేరోజు ఈ అధికారులు అనంతపురం నిజాని యస్.సు బ్రహ్మాణ్యయిక్క ఆహార ధాన్యాల దుకాణంపై ఆకస్మికదాడి జరిపి, అంగడి తక్కువలను తనిఖీచేసి 209 బస్తాల బియ్యం, 18 బస్తాల నూకలు, 44 బస్తాల రాగి ధాన్యాలను స్వాధీనపరుచేశారు. వ్యాపారులు ఇద్దరిని అరెస్టుచేసి వారిపైన అనంతపురం పోలీసు స్టేషనులో కేసును నమోదుచేశారు.

సమర్థంగా ఆర్. టి. సి. సర్వీసుల నిర్వహణ

చైర్‌మెన్ కమాలుద్దీన్ అహ్మద్ సందేశం

హైదరాబాద్, డిసెంబర్ 28

ప్రయాణికులకు ఎక్కువ సంతృప్తిని సౌకర్యాలను కలిగించే విధంగా సమర్థమైన రీతిలో ఎ.పి.ఎస్.ఆర్ టి సి. సర్వీసులను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ చైర్‌మెన్ కమాలుద్దీన్ అహ్మద్ నూతన ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ఇచ్చిన సందేశంలో ఆర్. టి. సి. అధికారులను సిబ్బందిని కోరారు. అయన ఆర్. టి. సి. గతసంవత్సరపు కార్యకలాపాలను సమీక్షించారు.

ఆర్. టి. సి. 1978 లో రాయలసీమ జిల్లాలోని పెద్ద ప్రాంతాలోను, నెల్లూరు ప్రకాశం జిల్లాలో కొత్తరూటును చేపట్టనదని, తూర్పుగోదావరిజిల్లా విశాఖపట్టణం జిల్లాలో కొన్ని ప్రధాన రూట్లలో ఆర్. టి. సి. బస్సులను ప్రవేశ పెట్టారని ఆయన తెలియ చేశారు.

కృష్ణాజలాల ట్రిబ్యునల్ తీర్పుపట్ల రంగా హర్షం

విజయవాడ, డిసెంబర్ 28 (పి టి ఐ)

కృష్ణానదీజలాల ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డుపట్ల శ్రీ ఎన్. జి. రంగా హర్షం ప్రకటించారు.

మహాజన్ అవార్డును ఆమోదించిన శ్రీ నిజలింగప్ప తన అభిప్రాయాన్ని ఎలా వ్యతిరేకించారో అర్థంకావడంలేదని శ్రీ రంగా ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు.

అన్నిపార్టీల ఆమోదంతో ట్రిబ్యునల్‌ను నియమించినప్పుడు దాని తీర్పులకు కట్టుబడి ఉండడం ప్రజాస్వామ్యరీత్యా సమంజసంగా ఉంటుందని ఆయనఅన్నారు

నీటిపారుదల, వరదల నిరోధం, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికల్పన మొదలైన పథకాలు సత్వరంగా అమలు జరపడం కోసం ప్రధానమంత్రి నర్మదానదీజలాల వివాదంపైన రాజస్థాన్ కాలువ వివాదం పైన కూడా త్వరగా తమ తీర్పు ప్రకటించాలని శ్రీ రంగా పేర్కొన్నారు.

Enshrined in tradition

Mohmeaks

బ్లాక్ నైటు
నూరుశాతం బాగా తయారయి
శుద్ధమయిన మాల్టు
విస్కీ

మోహన్ మీకిన్ బ్రూయిరీస్ లిమిటెడ్ స్థాపితం. 1855